ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
శుక్రవారం 22, ఆగష్టు 2025 16 పేజీలు


16వ పేజీలో...

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి
- కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



# ద్వీపకల్పంలా.. భద్రగిరి

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఉపనదులు ఉప్పొంగడంతో అనూహ్యంగా వరద నీరు పెరిగి జాతీయ రహదారిపైకి చేరి ద్వీపకల్పంగా మారింది. దీంతో భద్రాచలం చుట్టుపక్కల ప్రాంతాలకు సత్సంబంధాలు తెగి పోయాయి. భద్రాచలం నుండి చర్ల, వెంకటాపురం మార్గం, ఆంధ్రా ప్రాంతంలోని కూనవరం ప్రాంతం, ఇటు బూర్గంపాడు మార్గంలో జాతీయ రహదారులపైకి వరదనీరు చేరడంతో ప్రజా రవాణా ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. ప్రభుత్వ అధికారులు ముంపునకు గురైన జాతీయ రహదారుల వద్దకు చేరుకుని ప్రజలెవ్వరూ అటుగా ప్రయాణించకుండా భారీకేడ్లు అడ్డుగాపెట్టి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక బ్రిడ్జి డైవర్షన్ రోడ్డు మీదకు వరద నీరు చేరింది. దీంతో మారాయిగూడెం, చెరుపల్లి, ఎటపాక మీదుగా రాకపోకలు సాగుతున్నాయి.

## స్వల్పంగా తగ్గుతున్న గోదావరి

- వరద ముంపులో జాతీయ రహదారులు
- శాంతించిన గోదావరి ఉపనదులు
- నేడు తగ్గుముఖం పట్టే అవకాశం
- సాయంత్రంలోపు ప్రమాద హెచ్చరికలన్నీ ఉపసంహరణ
- విస్తృతంగా పర్యటిస్తున్న అధికార యంత్రాంగం
- ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్న మంత్రులు
- తుమ్మల, పొంగులేటి

అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలోని నెల్లిపాక రోడ్డుపైక వరద నీరుగా కూనవరం, వీ.ఆర్.పురం, చింతూరు మండలాలకు రాకపోకలు నిలిచాయి. భద్రాచలం వద్ద బుధవారం రాత్రి 10 గంటలకు 48 అడుగులు దాటి గోదావరి ప్రవాహించగా సబ్ కలెక్టర్ రెండువ ప్రమాద

2వ పేజీలో...


కరకట్ట వద్దకు చేరిన నీరు

**ఉప్పొంగిన గోదావరి**


నీట మునిగిన పొలాలు


ప్రధాన రహదారిపైకి చేరిన వరద నీరు

## పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి ..

# అండగా ఉండాలి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- 39 కోట్లతో సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు

**తిరుమలాయపాలెం, ఆగస్టు 21(ప్రభాతవార్త)**
పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ..సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు ప్రజా ప్రభుత్వంలో 39 కోట్లతో పలు రోడ్లు మంజూరు చేశామని, నేడు 12 కోట్ల రూపాయలతో కల్వర్ట్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. పాలేరు మరిపెడ రోడ్డుకు 16 కోట్లు, సైడ్ డ్రైయిన్లు కోటి 30 లక్షల, జడ్పిహెచ్ఎస్ హస్టల్ భవన నిర్మాణానికి రెండు కోట్ల 70 లక్షల రూపాయలు, దమ్మాయిగూడెం నుంచి కాకరవాయి రోడ్డు 2.5 కోట్ల వంటి


15వ పేజీలో...

# 106 కేజీల గంజాయి, మారణాయుధాలు స్వాధీనం

- రూ.53 లక్షలు విలువ చేసే గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి


2వ పేజీలో...

## దీపకల్పంలా భద్రగిరి

**(మొదటి పేజీ తరువాయి..)**

హెచ్చరికను జారీ చేశారు. 11 గంటలకు 48.30 అడుగులు, 12 గంటలకు 48.60 అడుగులు, 1 గంటలకు 48.9 అడుగులు, 49.20 అడుగులు, 3 గంటలకు 49.50 అడుగులు, 4 గంటలకు 49.70 అడుగులు, 5 గంటలకు 50 అడుగులు, గురువారం ఉదయం 6 గంటలకు 50.30 అడుగులు, 7 గంటలకు 50.60 అడుగులు, 8 గంటలకు 50.80 అడుగులు, 9 గంటలకు 50.9 అడుగులు, 10 గంటలకు 51.10 అడగులు, 11 గంటలకు 51.20 అడుగులు, 12 గంటలకు 51.40 అడుగులు, మధ్యాహ్నం 1 గంటకు 51.50 అడుగులు, 2 గంటలకు 51.60 అడుగుల, 3 గంటలకు 51.80 అడుగులు, సాయంత్రం 4 గంటలకు 51.90 అడుగులకు చేరి 13,66,298 క్యూసెక్కుల వరద నీరు దిగువకు పయనమవుతుంది. కాగా ఇదే స్థాయిలో రాత్రి వరకు కొనసాగింది. అదేవిధంగా కూనవరం వద్ద శబరి నది పోటెత్తడంతో గోదావరి ప్రవాహం దిగువకు నెమ్మదిగా పయనమవుతుంది. నేడు గోదావరి నీటిమట్టం తగ్గే అవకాశం ఉందని, మధ్యాహ్నం నుంచి అనూహ్యంగా తగ్గే అవకాశం ఉందని, సాయంత్రం ప్రమాద హెచ్చరికలన్ని ఉపసంహరించే అవకాశం ఉండనుందని సంబంధిత అధికారులు అంచనాకు వస్తున్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజులు నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించారు. అధికారులను పూర్తి స్థాయిలో అప్రమత్తం చేశారు. పరివాహక ప్రాంత ప్రజలకు తగు సూచనలు చేశారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను సైతం రంగంలోకి దింపారు. గోదావరి వద్ద గజ ఈతగాళ్ళను ఉంచి భక్తులు ఎవ్వరూ కూడా గోదావరి వద్దకు వెళ్ళకుండా అప్రమత్తం చేస్తున్నారు. గోదావరి స్లూయిస్‌లను సందర్శించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు ఇసుక బస్తాలతో సిద్ధంగా ఉండాలని, ఎక్కడ స్లూయిస్ లీకు అయిన వెంటనే ఇసుక బస్తాలతో లీకును పూడ్చే విధంగా చూడాలని ఆదేశించారు. పలు చోట్ల కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశారు. భద్రాచలం వద్ద గోదావరి పరిస్థితులను జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా పకడ్భందీ చర్యలను చేపట్టాలని ఆదేశించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ట, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ గురువారం విస్తృతంగా పర్యటించి పరివాహక ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు.

# 106 కేజీల గంజాయి, మారణాయుధాలు స్వాధీనం



**పాల్వంచ టౌన్, ఆగస్టు 21 – ప్రభాతవార్త:** పోలీసులు, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఆధ్వర్యంలో గంజాయి రవాణాను పూర్తిగా నిర్మూలన చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. అయినా కానీ అక్రమార్కులు ఏదో ఒక విధంగా గంజాయిని ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు విఫలయత్నాలు చేస్తున్నారు. ఈ నేపద్యంలో ఒరిస్సా నుంచి పాల్వంచ మీదుగా చెన్నై తిరుచ్చికి రూ.53 లక్షల ఖరీదు చేసే 106 కేజీల నిషేధిత గంజాయిని, మారణ ఆయుధాలను ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం పాల్వంచ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి వెల్లడించారు. ఎక్సైజ్ అండ్ ప్రొఫెషన్ శాఖ కమిషనర్ హరి కిరణ్, డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ షా నవాజ్ ఖాసీం ఆదేశాల మేరకు పాల్వంచలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఐచర్ వ్యాన్ లో 53 లక్షల ఖరీదు చేసే 106 కేజీల గంజాయి, అలాగే మరొక వాహనంలో ఒక పిస్టోల్, 5 రివాల్వర్లు, 40 బుల్లెట్లు, 12 ఖాళీ మ్యాగజైన్లు, రూ.35,500లు నగదు లభించినట్లు చెప్పారు. అక్రమ రవాణా వ్యక్తులు కేరళ రాష్ట్రం ఎర్నాకులం వెలుకొండం నావల్ ఆర్నమెంట్ కు చెందిన వి ఎస్ బిలాల్, తమిళనాడు రాష్ట్రం తిరుచ్చి తొరియూర్ కు చెందిన శ్యాంసుందర్, ఇదే రాష్ట్రానికి చెందిన కాశీ నందన్ సంతోష్ లు పట్టుబడగా, తమిళనాడు తిరుచ్చి కి చెందిన జేమ్స్ పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. సదరు వ్యక్తులను ప్రశ్నించగా ఒరిస్సా రాష్ట్రం నుంచి గంజాయిని లోడు చేసుకొని పాల్వంచ మీదుగా చెన్నై తిరుచ్చికి, మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో అక్రమంగా మారణాయుధాలను కొనుగోలు చేసి కేరళలోని కొచ్చికి తరలిస్తున్నట్లు నిందితులు వివరించినట్లు ఆయన చెప్పారు.



ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి, సమర్థవంతంగా పనిచేసిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్, ఇన్స్పెక్టర్ ఎం రమేష్, సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీహరి రావు, సిబ్బంది కరీం, బాలు, సుధీర్, వెంకటేశ్వర్లు, హనుమం తరావు, విజయ్, హరీష్ , వీరబాబు, ఉపేందర్ లను ఆయన అభినందించారు. విలేకరుల సమావేశంలో జనార్ధన్ రెడ్డి తో పాటు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ తిరుపతి, జానయ్య పాల్వంచ సీఐ ప్రసాద్ లు పాల్గొన్నారు

## జిల్లాలో తీవ్రంగా యూరియా కొరత

**రైతులు రోడ్లు ఎక్కుతున్న పట్టించుకోని మంత్రులు..**
**కమీషన్లను తీసుకుని అక్రమంగా సంపాదిస్తున్న మంత్రులు..**
**మాజీమంత్రి గుంత కండ్ల జగదీశ్ రెడ్డి**

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 21 :** నెల రోజులుగా నల్లగొండ జిల్లాలో యూరియా కొరత తీవ్రంగా వేదిస్తుందని ఇది ఇంకా తీవ్రమయ్యే ప్రమాదం ఉందని, రైతులు నిద్రాహారాలు మాని లైన్లలో చెప్పులు పెట్టుకుని అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎకరానికి రూ.20 వేల పెట్టుబడి పెడితే ఒక్క బస్తా యూరియా మీద దిగుబడి ఆధారపడి ఉంది. కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. కేసీఆర్ వేసవిలోనే గోదాముల్లో ఎరువులు నిల్వ చేసి పెట్టేవారని వ్యవసాయ రంగంపై రెగ్యులర్ రివ్యూ చేస్తూ రైతుల ఇబ్బందులు పడకుండ జాగ్రత్త పడేవాళ్లమని గుర్తు చేశారు. ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసేందుకు కమీషన్లు తీసుకుంటున్నారని విమర్శించారు. ఢిల్లీకి 52 సార్లు వెళ్లిన సీఎం కనీసం ఎరువులు తేలేవా? అని ప్రశ్నించారు. మంత్రుల తీరుతో నల్లగొండ జిల్లా ప్రతి రంగంలో తిరోగమానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో సాగు నీళ్ల కోసం రైతులు రోడ్డు ఎక్కుతుంటే మంత్రులు సిగ్గు పడాలన్నారు. మంత్రికి చేత కాక అధికారులతో తప్పుడు పద్ధతుల్లో ప్రకటనలు చేయిస్తున్నారని తెలిపారు. కొరత లేదని తప్పుడు ప్రకటనలు చేసే అధికారులు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.



## నానో యూరియా వాడకంతో ఎన్నో ప్రయోజనాలు

**ఆలేరు ఆగస్టు 21 ప్రభాతవార్త**

ఆలేరు మండలంలోని బహదూర్ పేట గ్రామం లో రైతులకు నానో యూరియా వాడకం పైన జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణా రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నానో యూరియా వాడడం వలన కలిగే ప్రయోజనాలు, నానో యూరియా వాడే విధానము గూర్చి రైతులకు అవగాహన కల్పించామని, నానో యూరియా పైన రైతులకు గల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. 45 కిలోల యూరియా బస్తాకు 500 మిల్లీ లీటర్ల నానో యూరియా సమానం. రేటు కూడా దాదాపు సమానమే. పంటల మీద యూరియా చల్లితే సగం నత్రజని మాత్రమే మొక్కలకు చేరుతుంది. మిగిలిన యూరియా నేల, నీటిలో కలిసి కాలుష్యాన్ని పెంచుతుంది. అదే నానో యూరియాను స్ప్రే చేయడం ద్వారా నత్రజని నేరుగా మొక్కలకు చేరుతుంది. నానో యూరియా వాడడం ద్వారా యూరియా వినియోగాన్ని 25 నుంచి 40 శాతం తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. పంట దిగుబడిని కూడా బాగా పెంచుతుంది.ద్రవ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుంది. పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఈవోలు శాలిని శివకుమార్,రైతులు స్వామి,రాజు, వినయ్ మల్లయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట దేవస్థానంలో నిత్యాకల్యాణం

**పచ్చతోరణం.నిత్య సుదర్శన నారసింహ హోమం కార్యక్రమాలు...**

**యాదగిరిగుట్ట ఆగస్టు 21 ప్రభాతవార్త**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి ఆలయంలో గురువారం నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ మండపంలో సుదర్శన నరసింహ హోమం అనంతరం పేద మంత్రోచ్చారణ మంగళ వాయిద్యాల మధ్య లక్షి ్మ నారసింహుని అమ్మవారుల కళ్యాణాన్ని నిర్వహించారు.విశ్వక్ కేసన్న ఆరాధన రక్షాబంధనం మాంగల్య ధారణ తలంబ్రాల కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు తమ భక్తి భావాన్ని చాటుకున్నారు,దివ్యక్షేత్రంలో నిత్య సుదర్శన నారసింహ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు,ఆలయం మొదటి ప్రాకార మండపంలో విష్వక్సే నారాధన,పుణ్యాహవాచనం నిర్వహించి అగ్ని ప్రతిష్ఠ గావించిన ఆలయ అర్చకులు,అనంతరం సుదర్శన నారసింహుడిని కొలుస్తూ హవనం చేశారు.100 సుదర్శన శతకాలను పఠిస్తూ ఆహుతులు జరిపారు. స్వయంభూ నారసిసంహుడికి నిత్యోత్సవాలు ఘనంగా జరిగాయి.తెల్లవారుజామున బ్రహ్మి ముహూర్తంలో సుప్రభాత సేవతో స్వయంభూ నారసింహుడిని మేల్కొలిపిన అర్చకులు తిరువారాధన, ఉదయం ఆరగింపు చేపట్టారు. అనంతరం పంచామృతాలతో అభిషేకం జరిపారు.ఈ సందర్భంగా భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పించారు.ఒక్కరోజు వివిధ విభాగాల ద్వారా వొచ్చిన ఆదాయం రూ" 25,63,924,00 వచ్చాయని ఆలయ అధికారులు సూచించారు...

# బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కతాను ముక్కలే.. మంత్రి పొంగులేటి

### యూరియా సమస్య కేంద్రప్రభుత్వం పరిష్కరించాలి

### త్వరలోనే సొసైటీ గోడౌన్ నిర్మిస్తాం..

**కూసుమంచి, ఆగష్టు21 (ప్రభాతవార్త) :**



బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండూకూడా ఒక్కతాను ముక్కలే అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన వారంరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుత రుతుపవనాలు, అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకారణంగా ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు, నిండుకుండలుగా మారాయన్నారు. సాధ్యమైనంతమేరకు ఆస్తి, ప్రాణ నష్టాన్నినివారించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను వర్షాల కారణంగా ఎక్కడా నష్టం జరగకుండా చూడాలని అన్నిజిల్లాల కలెక్టర్లతో ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు, సలహాలు చేశామన్నారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు అత్యాధునిక సాంకేతికత ఉపయోగించుకుంటూ కిందిస్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ నష్టాన్ని నివారించామన్నారు. ప్రస్తుతం గోదావరి వరద రెండవ ప్రమాద హెచ్చరికవద్ద కొనసాగుతుందన్నారు. మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం రాకపోవచ్చని అంచనా వేస్తున్నాం. ప్రస్తుతం 50 అడుగులపైబిలుకు కొనసాగుతుంది. ఇప్పుడు 11లక్షల 50వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుంది. రాత్రి వరకు 9లక్షల క్యూసెక్కులకు తగ్గుతుందని అధికారులు తెలియజేస్తున్నారు. మన పైరాష్ట్రాలలో భారీ వర్షాలు కురుస్తున్నందున వరద అధికంగా వస్తుంది. అధికారులందరినీ అప్రమత్తం చేశామని తెలిపారు. గంటగంటకు అధికారులు సమాచారం ఇస్తున్నారు. ఇప్పటికే ప్రతిజిల్లాకు విపత్తు నిర్వహణ కోసం రూ.కోటి రూపాయలు అందించాం. ఇంకా అవసరం అయితే ఎన్నికోట్లైనా అందజేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఎంతటి విపత్తునైనా ఎదుర్కొంటాం మని మంత్రి వివరించారు. యూరియా సమస్య కేంద్రం పరిధిలో ఉంది..యూరియా సమస్య ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడారు. సమస్య ప్రస్తుతానికి అంత తీవ్రంగా లేదు. త్వరలోనే ఆ సమస్యకూడా అధిగమిస్తాం. కేంద్రంలో ఉన్న బీజేపీ, గతంలో తెలంగాణలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఒకరికొకరు అడుగులకు మడుగులు ఒత్తుకుని పాలన సాగించి రాష్ట్రాన్ని ఈ స్థితికి తెచ్చారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకేతాను ముక్కలు అని మంత్రి ఎద్దేవా చేశారు. కూసుమంచిలో త్వరలో గోడౌన్ల నిర్మాణం..ఈ సందర్భంగా మంత్రికి పాత్రికేయులు కూసుమంచి మండలకేంద్రంలో గోడౌన్ల సమస్య తీవ్రంగా ఉందని తెలపగా, మంత్రి ఇప్పటికే కూసుమంచిలో గోడౌన్లు లేవా..? అని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. పాత గోడౌన్ ఉందని, ఉపయోగంలో లేదని తెలపగా సంబంధిత అధికారులనుంచి వివరాలు సేకరించి కూసుమంచిలో గోడౌన్ల నిర్మాణం చేపట్టేందుకు శంకుస్థాపన చేస్తామన్నారు.

# నేరాలు-దారుణాలు

## సీపీఎం సానుభూతిపరురాలు మృతి

**. .ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వార్త**



మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సానుభూతిపరురాలు తమ్మినేని నీలమ్మ(89) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు.నీలమ్మ మృతదేహాన్ని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. తమ్మినేనికి మృతురాలు నీలమ్మ స్వయానా చిన్నమ్మ.. మృతురాలికి ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.నీలమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు,బండి పద్మ,షేక్ బషీరుద్దీన్,నంద్ర ప్రసాద్,తుమ్మ విష్ణు,తమ్మినేని కోటేశ్వరరావు,విజయలక్ష్మి ‌ ‌ ‌ ‌ ‌ గ్ర, యల్లంపల్లి వెంకట్రావు, నాగయ్య, కమలమ్మ, పి.నాగేశ్వరరావు, మడివల్లి వెంకన్న, పి.ఉపేందర్,వెంకట్రావు తదితరులు ఉన్నారు.

## అనుమతులు లేని నిర్మాణానికి నోటీసులు..



**కూసుమంచి, ఆగస్టు 21 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతున్నసదరు యజమానికి పంచాయతీ అధికారులు నోటీసులు అందజేశారు. గురువారం అక్రమంగా నిర్మిస్తున్న సదరు యజమానికి నోటీసు అందజేశామని పంచాయతీ కార్యదర్శి దామోదర్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎంతటివారైనా అధికారం, హోదా అడ్డుపెట్టుకుని అక్రమమార్గంలో వెళతామంటే చూస్తూ ఊరుకోమని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజల పక్షాన పనిచేస్తుందన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత.



**కొణిజర్ల ఆగస్టు 21 ప్రభాత వార్త**

మండల పరిధిలో పెద్దగోపతి గ్రామపంచాయతీలో అంతర్భాగంగా ఉన్న ఆనంతారం గ్రామానికి చెందిన కొమ్మిని పద్మ అనారోగ్యానికి గురై కోలుకున్న అనంతరం ఆమె సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, వారిద్వారా మంజూరైన సుమారు 60000 వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం స్థానిక ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు ఆఫీస్నందు జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కొణిజర్ల మండలం కాంగ్రెస్ నాయకులు ఊటుకూరు రంజిత్ చేతుల మీదుగా బాధితురాలు పద్మ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమని పెద్ద పీట వేసిందని. తద్వారా ప్రజలు కష్టాల్లో కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడి, వారి కళ్లల్లో ఆనందాన్ని నింపుతుందని, ఆశాభవాని వ్యక్తం చేశారు.

## కొత్త లింగాల విద్యుత్ సబ్ డివిజన్, ఏ డి ఈ పోస్ట్ ను రఘునాథపాలెం లో కలపొద్దు

### యధాతధంగా కొత్త లింగాలలోనే ఉంచి కొనసాగించాలి

**కామేపల్లి, ఆగష్టు 21 ప్రభాత వార్త :**

కామేపల్లి మండలం కొత్త లింగాల కేంద్రంగా విద్యుత్ వినియోగదారులు, రైతులు,ప్రజలకు సుదీర్ఘకాలం గా సేవలందిస్తున్న కొత్త లింగాల సబ్ డివిజన్, ఏడిఈ, పోస్టును రఘునాథపాలెం పరిధిలో కలుపుతూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు గురువారం తెలిసింది. సబ్ డివిజన్, ఏడిఈ పోస్టును రఘునాథపాలెం లో కలపడం వలన ఏజెన్సీ ప్రాంత విద్యుత్ వినియోగదారులు, రైతులు, మండల ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వము, సంబంధిత ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయం వలన తీవ్ర అసౌకర్యానికి,కాలయప నకు గురయ్యే అవకాశాలు ఉంటాయని వారు వాపోతున్నారు. కొత్త లింగాలలోనే యధాతధంగా విద్యుత్ సబ్ డివిజన్, ఏ డి ఈ పోస్టును ఉంచి మెరుగైన సేవలందించాలని డిమాండ్ చేశారు.లేని యెడల తీవ్ర ఆందోళనలు చేస్తామని విద్యుత్ వినియోగదారులు, రైతులు, మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ముందుచూపు



**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామం నుండి కమలాపూర్ వరకు ఉన్న ప్రధాన రహదారి కి ఇరువైపులా చెట్లు, ముళ్ళ పొదలు, ఎక్కువగా ఉండడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ పరిస్థితి రోడ్డు ప్రమాదాలకు కూడా దారితీయవచ్చు. ఈ విషయాన్ని గమనించిన కమలాపూర్ పోలీసులు, ఎస్ఐ వీరభద్రరావు నేతృత్వంలో తమ సిబ్బందితో కలిసి జెసిబి సహాయంతో రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్లు, ముళ్ళపొదలను తొలగించారు. ఈ కార్యక్రమం వల్ల రోడ్డు భద్రత మెరుగుపడి, ప్రమాదాలు జరగకుండా ఉండడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని ఎస్ఐ వీరభద్రరావు తెలిపారు. అదే విధంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలో ప్రమాదాలు నివారించే కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి, ప్రమాదాలను నివారించడానికి పోలీసు శాఖ చేస్తున్న ఈ ప్రయత్నాన్ని ప్రజలు అభినందిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

## వినాయక చవితికి ముందస్తు అనుమతి తప్పనిసరి

**వీణవంక, ప్రభాత వార్త:**

వినాయక చవితి పండుగకు ముందస్తు అనుమతి తీసుకోవాలని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి సూచించారు. నవరాత్రి వేడుకల నిర్వాహకులు కమిటీ ఏర్పాటు చేసి, మార్గదర్శకాలు, జాగ్రత్తలు పాటించాలని, రాత్రి 10 తర్వాత కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. వినాయకుడి నిమజ్జనోత్స వాల్లో మండపాల వద్ద, ఊరేగింపు సమయంలో డీజేలకు అనుమతి లేదని, నిమజ్జనలను శాంతియుతంగా జరుపుకోవాలని, ట్రాఫిక్కు అంతరాయం కలిగించొద్దని, చెరువులు, వాగుల వద్దకు చిన్నపిల్లలను తీసుకుపోరాదని, నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నిర్వాహకులు, పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు వారు తీసుకొచ్చిన అప్లికేషన్ కేవలం భద్రత పరమైన అంశానికి మాత్రమే సంబంధించిందని, వాటి నిర్వహణ కొరకై పోలీస్ వారు రూపొందించిన అప్లికేషన్ లో వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

## నిధులు దుర్వినియోగం చేసినందుకు

## గొల్లపూడి కార్యదర్శి సస్పెండ్

**వైరా ఆగస్టు 21 ప్రభాతవార్త**

వైరా మండలం గొల్లపూడి గ్రామ పంచాయతీ కార్యదర్శి పంచాయతీ నిధులు దుర్వినియోగం చేయడం నిర్ధారించిన జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి ని సస్పెండ్ చేశారు.గొల్లపూడి గ్రామపంచాయతీలో రూ 6,66,000/ పైగా నిధులు దుర్వినియోగంకి పాల్పడడం వలన గ్రామపంచాయతీ కార్యదర్శి కొంటా సునితా నీ సస్పెండ్ చేసి పంచాయతీ రికార్డులు స్వాధీనం చేసుకున్న అధికారులు.

## వైరా మున్సిపల్ కమిషనర్ బదిలీ

## నూతన కమిషనర్ గా గురులింగం

**వైరా ఆగస్టు 21 ప్రభాత వార్త**

వైరా మున్సిపల్ కమిషనర్ చింతా వేణు బదిలీ అయ్యారు.చింతా వేణు నల్గొండ జిల్లా నడికొండ మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నడికొండ మున్సిపాలిటీ కమీషనర్ గా విధులు నిర్వహిస్తున్న గురులింగం వైరా మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటనను విజయవంతం చేయండి

**కామేపల్లి,ఆగష్టు 21 ప్రభాత వార్త:**

మండలంలో ా ఎమ్మెల్యే కోరం కనక య్య శుక్రవారం పర్యటిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి గురువా రం తెలిపారు.ఉదయం 9 గంటలకు జగన్నాథ్ తండా గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం సంబరాలలో పాల్గొంటారని తెలిపారు.అతి థులుగా తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.జగన్నాథ్ తండాలో ఉదయం 9 గంటలకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన అంగన్వాడి భవనం కు శంకుస్థాపన,అనం తరం కొత్త లింగాల క్రాస్ రోడ్డు లో లక్ష్మీ నారాయణ కు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన కోళ్ల ఫామ్ షెడ్ ను ప్రారంభిస్తారని తెలిపారు.

# యువత నైపుణ్యాభివృద్ధికి మైలురాయిగా నిలుస్తున్న ఏటీసీ

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

బూర్గంపహాడ్, ఆగస్టు 22, ప్రభాతవార్త: యువత నైపుణ్యాభివృద్ధికి మైలురాయిగా ఏ టి సి నిలుస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ ఐటిఐ వద్ద ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ ను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటిఐ కళాశాల లోని ఆధునిక పరికరాలు, శిక్షణా ల్యాబొరేటరీలు, వర్క్‌షాప్ విభాగాలు, తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు పొందుతున్న శిక్షణ, సదుపాయాలపై స్పందనలు అడిగి తెలుసుకుని, మరింత కృషి చేసి మంచి అవకాశాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు నేర్చుకుంటున్న పాఠ్యాంశాలు, ప్రాక్టికల్ శిక్షణ పద్ధతులు, భవిష్యత్తు ప్రణాళికల గురించి ప్రశ్నలు అడిగి వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ టి సి వంటి ఆధునిక శిక్షణా కేంద్రాలు యువతలో నైపుణ్యాలు పెంపొందించి భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను విస్తరించడానికి ఎంతో ఉపయోగపడతాయి అని అన్నారు. తరగతి గదుల్లో అందుబాటులో ఉన్న



సౌకర్యాలు, స్మార్ట్ బోర్డులు, డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్స్ ద్వారా విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందుతున్నారు అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే స్థాయికి ఎదగాలి అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కేంద్రంలో మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్డ్ సిఎన్ సి మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ వంటి ఆధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. ఒక్కో కోర్సుకు 20 నుండి 40 సీట్ల వరకు, ఒకటి నుండి రెండు సంవత్సరాల వరకు వ్యవధి కల్పించబడిందని తెలిపారు. కనీస అర్హత పదవ తరగతి ఉత్తీర్ణత అయివుండాలని తెలిపారు. ఆయన వెంట ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంత ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**-మెట్ట ప్రాంతంలో స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం**

**-వరద ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం**

బూర్గంపహాడ్ ,ఆగస్టు 22, ప్రభాతవార్త: గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలబడుతుందని పినపాక ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం గోదావరి 51.90 అడుగుల లోపు చేరుకోవటంతో బూర్గంపహాడ్ గ్రామం నుండి సారపాక వరకు ఉన్న ప్రధాన రహదారిపై గోదారి వరదచేరి రాకపోకలు నిలిచిపోయాయి. ఈ ప్రాంతం ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటించారు. స్వయంగా వరద నీటిలో కొంత దూరం నడిచి వెళ్లారు వరదలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. మండల కేంద్రంలో కొల్లు ప్రాంతంలో నివాసముంటున్న నిరుపేద కుటుంబం కనికరపు సత్యనారాయణ అనే రిక్షా తొక్కుకుంటూ జీవనం సాగిస్తున్న వ్యక్తి ఇల్లు గోదావరి పట్టడంతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసినటువంటి పునరావసర కేంద్రానికి ఇంట్లో సామాన్లు తరలించి లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులు ఉండాలని తెలిపారు. మండలంలో గోదావరి ఉగ్రరూపానికి మునుగుతున్న లోతట్టు ప్రాంత ప్రజల కోసం మెట్ట ప్రాంతంలో ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ కట్టించేందుకు అధికారుల నుండి నివేదికను తెప్పించుకోవడం జరిగిందని వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి త్వరలోనే పరిష్కార మార్గం చూపుతానన్నారు. ఇటీవల బూర్గంపహాడ్ మండల కేంద్రంలో మహిళా శక్తి కార్యక్రమంలో రాష్ట్ర గృహ



నిర్మాణ శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని గోదావరి ముంపు ప్రాంత ప్రజలు ఉద్దేశించి మెట్ట ప్రాంతంలో స్థలం సేకరణకు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు. ముంపు ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలబడుతుందని ఎవరు అధైర్య పడవద్దని ఆయన అన్నారు. అదేవిధంగా మునిగిపోయిన పత్తి వరి పంటల రైతులతో మాట్లాడి నష్టపోయిన పంట వివరాలను వెంటనే వ్యవసాయ శాఖ అధికారిని చరవాణిలో సంప్రదించి వరద వల్ల దెబ్బతిన్న పంట పొలాల వివరాలను సేకరించి నివేదికను అందించాలని ఆదేశించారు. అనంతరం రైతులకు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదుకుంటుందని గత వరదల్లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించినట్లుగానే ఈసారి కూడా అందించే విధంగా ప్రయత్నిస్తానని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు ఎప్పటికప్పుడు గోదావరి పెరుగుదలను అంచిన వేసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సేవలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 24 గంటలు అందుబాటులో ఉంటారని అదేవిధంగా సమశ్య ఎక్కడ వచ్చిన అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. గోదావరి తగ్గుముఖం పట్టిన తర్వాత నష్టపోయిన పంటను అంచనా వేసి నష్టపరిహారం వచ్చేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. రెవిన్యూ, పోలీసు, మండల అభివృద్ధి శాఖ, పలు శాఖ అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ముంపు ప్రాంత ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటారని అందుకు ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల లో పునరావాసం కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది వచ్చిన వెంటనే లోతట్టు ప్రాంత ప్రజలను తరలించాలని సూచించారు. ముంపు ప్రాంత ప్రజలు ధైర్యంగా ఉండాలని మేమున్నాము అని భరోసాను ఇచ్చారు. ఆయన వెంట నియోజకవర్గ బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల నాగమణి, తాసిల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి, ఎస్సై మేడ ప్రసాద్, మాజీ ఎంపీపీ కైపు రోసి రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల హరీష్ ,లీగల్ సెల్ అడ్వకేట్ కాంగ్రెస్ నాయకులు భజన సతీష్, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, బాదం రమేష్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సెనగ కిషోర్, సారెడ్డి అశోక్ రెడ్డి, భజన ప్రసాద్, చిప్ప రాజు, దాసరి సాంబ, కైపు శ్రీనివాసరెడ్డి, గుండెవెంకన్న, ఎర్ర గొర్ల శ్రీనివాసరావు, కాటం వెంకట్రెడ్డి , కారం శ్రీరామ్ , రహీంఖాన్ ,కాంగ్రెస్ పార్టీ యూత్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# వరద ముంపు గ్రామాలను పరిశీలించిన అధికారులు

**-సున్నంబట్టి గ్రామానికి నాటుపడవ ద్వారా వెళ్ళిన తహసిల్దార్**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని గోదావరి పరివాహక ముంపు గ్రామాలను దుమ్ము గూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ , ఎంపీడీవో వివేక్‌రామ్, పలువురు అదికారులు గురువారం ఆయా గ్రామాలను సందర్శించి వరద పరిస్థితులను సమీక్షించారు. దుమ్ముగూడెం మండలంలోని సున్నంబట్టి గ్రామం చుట్టూ గోదావరి వరద చేరడంతో ఆ గ్రామానికి, మండల కేంద్రానికి రహదారి సంబంధాలు నిలిచిపోయాయి. తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ నాటు పడవ ద్వారా ఆ గ్రామానికి వెళ్ళి గ్రామస్తులతో మాట్లాడారు. వరద పెరిగితే మంగువాయిబాడువా గ్రామం వద్ద ఏజీహెచ్‌ఎస్ పాఠశాలలో ఉన్న పునరావాస కేంద్రానికి తరలి రావాలని గ్రామస్తులకు తెలిపారు. మంగువాయిబాడువాలో ఉన్న పునరావాస కేంద్రాన్ని తహసిల్దార్ సందర్శించి అక్కడ ముంపు ప్రజల కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. పునరావాస కేంద్రంలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా అన్ని



ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. అలాగే మండలంలోని బుర్రవేముల, ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల ప్రధాన రహదారిపైకి వరద నీరు గోదావరి వరద నీరు చేరింది. పర్ణశాల గ్రామం వద్ద ప్రధాన రహదారిపై వరద నీరు చేరడంతో గ్రామంలోని రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమం గిర్ధావర్ కల్లూరి వెంకటేశ్వరరావు, నర్సింహారావు, పలువురు అదికారులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ మొదటి వారంలో కేటీఆర్ భద్రాచలం పర్యటన జయప్రదం చేయండి

**-భద్రాచలంలో ఏ ఎన్నిక వచ్చిన గులాబీ జెండా ఎగరాలి**

**-స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలి**

**-బీఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ పర్యటన భద్రాచలంలో సెప్టెంబర్ మొదటి వారంలో ఉంటుందని కేటీఆర్ పర్యటన సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక హరిత హోటల్ నందు భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భద్రాచలంలో ఏ ఎన్నిక జరిగిన గులాబీ జెండా ఎగరాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని అన్నారు. తెలంగాణలో ప్రతి పల్లెల్లో మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, ప్రజల ఆశీర్వాదంతో తిరిగి గులాబీ జెండా రాష్ట్రంలో అధికారం చేయబడుతుందని ఆశించారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా భద్రాచలం గులాబీ మయం అవ్వాలని అన్నారు, సమిష్టి నిర్ణయాలతో ఐక్యంగా పార్టీని ముందుకు తీసుకువెళ్లి భద్రాచలం మండలంలో అన్ని వార్డులలో కమిటీలు వేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మానె రామకృష్ణ, సీనియర్ నాయకులు తాండ్ర వెంకట రామా రావు, నియోజవర్గ నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, మండల పార్టీ కో,కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, కొల్లం జయ ప్రేమ కుమార్, కోలా రాజు, మండల పార్టీ అనుబంధ రంగాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు విద్యార్థి యువజన ఆటోయూనియన్ రంగాల నాయకులు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

## - క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

## - జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:



క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. గురువారం రామవరం సాధన గ్రౌండ్ నందు అంబేద్కర్ ఐటీఐ కరస్పాండెంట్ వెలన్ కుమార్ తండ్రైన దొరై మెమోరియల్ రెడ్ బాల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని, ప్రతీ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని గెలుపొందిన వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఓటమి చెందిన వారు మరింత సాధన చేసి భవిష్యత్ లో గెలుపొందుటకు కృషి చేయాలన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు.ప్రస్తుత తరుణంలో క్రికెట్ పోటీలను నిర్వహించడం ఆషామాషీ విషయం కాదని పోటీలను నిర్వహిస్తున్న వారిని అభినందించారు.క్రికెట్ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు కామేష్ కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతుకూరి ధర్మారావు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలకు ఎక్కువ నిధులను కేటాయించడం జరుగుతుందని,భవిష్యత్తులో గ్రౌండ్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో వెలెన్ కుమార్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవీప్రసన్న, మోరె రమేష్, అప్పారావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# "రాజీవ్ గాంధీ మెమోరియల్" ట్రోఫీ కైవాసం చేసుకున్న శ్రీ చైతన్య పాఠశాల






కొత్తగూడెం టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ- 2025"ని కొత్తగూడెం లోని శ్రీ చైతన్య స్కూల్ కైవసం చేసుకుంది. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సమీపంలోని హేమచంద్రపురంలో గల భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ అకాడమీ మైదానంలో అండర్ 14 జట్లకు మధ్య జరిగిన రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ టోర్నమెంట్ ఫైనల్స్ ఘనంగా ముగిసింది. ఈ ట్రోఫీ ప్రధానానికి ముఖ్యఅతిథిగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొండపర్తి నరేష్ కుమార్ హాజరయ్యారు. ఫైనల్స్ మ్యాచ్లో శ్రీ శారద విద్యాలయ స్కూల్ జట్టుపై నిర్ణీత 20 ఓవర్లలో 103 పరుగుల లక్ష్యాన్ని శ్రీ చైతన్య స్కూల్ జట్టు చేదించి విజేతలుగా నిలిచారు. విన్నర్స్, రన్నర్స్ జట్లకు ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే క్రీడలపై బలమైన సంకల్పంతో మక్కువ పెంచుకుంటే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా విద్యార్థులు రాణించగలరని అన్నారు. ఈ టోర్నమెంట్ లో ఫైనల్స్ వరకు చేరుకొని విన్నర్స్, రన్నర్స్ గా నిలిచిన జట్లను ఆయన అభినందించారు. ఈ టోర్నమెంట్ కన్వీనర్లుగా మతిన్ (ఖమ్మం), వంతంగి సాయి నిరంజన్ (భద్రాద్రి కొత్తగూడెం), ఆర్గనైజర్లుగా బోయిని ప్రసాద్, మార్గం నరేందర్, పదిరి నర్సిరెడ్డి వ్యవహరించారు. ఈ ఫైనల్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు క్రీడాకారులు, తల్లిదండ్రులు, పాఠశాల పీఈటీలు, యాజమాన్యాలు పాల్గొన్నారు.

# జిల్లా రైతాంగానికి సీతారామా ప్రాజెక్టు ఉపయోగపడాలి

## - సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలో తీర్మానం ప్రవేశపెట్టిన సాబీర్‌పాషా




కొత్తగూడెం, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి ఉపయోగపడేలా సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణం జరగాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. మేడ్చల్ జిల్లాలోని గాజులరామారంలో జరుగుతున్న సిపిఐ నాలుగవ మహాసభ రెండో రోజైన గురువారం సభా వేదిక నుంచి సీతారామ ప్రాజెక్టుపై ఆయన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ఈ జిల్లా నీటి వనరు మల్లింపులో ఇక్కడి రైతాంగానికి అన్యాయానికి గురిచేయడం సరికాదని, జిల్లాలోని ఐదు నియోజవర్గాల రైతాంగానికి సీతారమప్రాజెక్టు నీటిని మళ్లించి జిల్లాను శస్యశ్యామలం చేయాలని, ఈ తీర్మానాన్ని రాష్ట్ర మహాసభలో ప్రవేశపెట్టి ఆమోదించడం ద్వారా జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న నీటి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరుతూ ఆయన తీర్మానం ప్రవేశపెట్టారు.

# జిల్లాలో టీజీఈజేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి పర్యటన

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:



పాత పెన్షన్ విధానం సాధనే లక్ష్యంగా టీజీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో జరుగుతున్న ముఖాముఖి యాత్రలో భాగంగా టీజీఈజేఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పర్యటించారు, ఈ మేరకు టీజీఈ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి భద్రాద్రి శ్రీరాములవారి దర్శనం చేసుకొని తదానంతరం. ఐటీడీఏ కార్యాలయంలో కార్యాలయంలో పాత పెన్షన్ విధానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, తదనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎస్‌డిసి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం, ఎస్‌డిసి కార్యాలయం, పాల్వంచ ఐడీఓసి భద్రాద్రి, ఆర్‌డిఓ కార్యాలయం ఇతర కార్యాలయాలు సందర్శించి ఉద్యోగులను నేరుగా కలిసి వారితో మాట్లాడటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టిజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు బి భద్రు నాయక్,ప్రధాన కార్యదర్శి గుండు రాజులు, జిల్లా నాయకులు, రాజేశ్వరరావు, బుద్ధ నరసింహారావు గారు, గ్రామ పాలన అధికారులు, సిపిఎస్ ఉద్యోగులు భారీ స్థాయిలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది,, ఇట్టి కార్యక్రమం విజయవంతం చేసిన సిపిఎస్ ఉద్యోగులందరికీ టీజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు బాదావత్ భద్రు నాయక్ ధన్యవాదాలు తెలిపారు.

# సత్తుపల్లి లో వాకింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్ నిర్మించాలి

రుద్రంపూర్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియాలోని పి.వి నరసింహారావు కాలనీ లో వాకింగ్ ట్రాక్ స్విమ్మింగ్ పూల్ లను నిర్మించాలని, ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లి మెమొరండం అందించారు. అదేవిధంగా కార్పొరేట్ సివిల్ జి.ఎం, వెంకటేశ్వర్లుకు గురువారం మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... సత్తుపల్లి జే.వి.ఆర్.ఓ.సి, కిష్టారం ఓ.సి.పి లలో ఉత్పత్తి ఉత్పాదనలో మొదటి స్థానంలో ఉన్నందున ఉద్యోగులు నివసించే కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ముఖ్యంగా వాకింగ్ ట్రాక్,స్విమ్మింగ్ పూల్ కట్టించవలసిందిగా ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా వారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది, వారికి ఈ సమస్యల్ని త్వరగా పరిష్కరించవలసిందిగా కోరడమైనది. ఈ అంశంపై జిఎం సానుకూలంగా స్పందించిపై అధికారులతో చర్చించి అనుకూలమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపినట్లు రజాక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సివిల్ డివైజియం సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# గరీబ్‌పేట పంచాయతీలో ప్రజలకు మౌళిక వసతులు కల్పించాలి

రుద్రంపూర్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

సింగరేణి ప్రభావిత ప్రాంతమైన సుజాతనగర్ గరిబ్‌పేట పంచాయతీలో ప్రజలకు మౌలిక వసతులులేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా సింగరేణి సిఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామానికి కేటాయించాలని కోరుతు జిఎంను కోరారు. ప్రధానంగా విద్యుత సరఫరా లేకపోడంతో ప్రజలు రాత్రివేళల్లో చీకటిలో కాలం వెళ్లబుచ్చుతున్నారని, విద్యార్థులు సైతం నేటికి దీపాల కింద విద్యను అభ్యసిస్తున్నారన్నారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణం లేక మురుగునీరు వీధులలోని రొడ్లపై చేరి వీధులన్నీ దుర్గంధం వెదజల్లుతుందని, గ్రామస్తులు ఇంటినుండి బయటికి వెళ్లాలన్న మురుగు వాసనతొ తి ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాకాలంలో మురుగునీరు వీధుల్లోనిల్వ ఉండడంతో దోమల బెడద అధికంగా ఉందని, విష జ్వరాలు ప్రబలుతున్నాయని రాత్రివేళలో వి షకీటకాలు సంచరించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. తాగునీటి సౌకర్యం లేక ప్రజలు నీటి ఎద్దడితో అల్లాడుతున్నారని కావున అధికారులు పైన తెలిపిన విషయాన్ని పరిగణలోకి తీసుకోని సింగరేణి ప్రభావిత ప్రాంతమైన గరీబ్‌పేట గ్రామానికి సిఎస్ఆర్ నిధులతో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, రోడ్లు డ్రైన్ల నిర్మాణం, తాగునీటి అవసరాల కోసం పవర్ బోర్లను ఏర్పాటు చేయవలసిందిగా ఎండ్ రజాక్ గారి ఆధ్వర్యంలో గరీబ్‌పేట ప్రజలు ఎండ్. కరీం పాషా, కసనబోయిన లక్ష్మణ్, బీరెల్లి భద్రం కసనబోయిన రాములు భైకాని ఉపేందర్ కలకుంట్ల వెంకటేష్ తదితరులు పాల్గొని వినతి పత్రం అందజేయడం జరిగింది,



# బోనమెత్తిన ముత్యాలంపాడు గ్రామస్థులు

**ములకలపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

పండుగల ప్రాచుర్యాన్ని శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో బోనాల పండగను గురువారం బోనమెత్తి ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా వివిధ పండుగల ప్రాచుర్యాన్ని, ప్రాముఖ్యతను సంతరించుకుంది. అంతరించిపోతున్న కళలు, సాంప్రదాయ పద్ధతులను బోనాల పండుగ పరమార్థాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మేల తాళ్లలతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కుంజ జగన్, ఈసం బాలరాజు, రాంబాబు, చిట్టిబాబు, పోడియం శ్రీను, కీసరి వెంకటేష్, కుంజ రాంబాబు, సున్నం



ముత్యాలరావు, కుంజ సుబాని, సునీత, భయమ్మ, చెల్లమ్మ,రాజేశ్వరి, మడివి నాగలక్ష్మి, ఈసం వెంకటలక్ష్మి, పద్మ, లలిత, భద్రమ్మ, రుక్మిణీ, సరోజిని, పోడియం అక్కమ్మ, రాఘవమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై 23న చలో హైదరాబాద్

**- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు**

**ఆళ్లపల్లి ఆగష్టు 21 ప్రబాతవార్త:**

ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం ఉపాధ్యాయ సంఘాల కమిటీ యూఎస్ పీసి ఆధ్వర్యంలో ఈనెల 23న ఫెలో హైదరాబాద్ బాట పట్టక తప్పదని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై మూడంచల పోరాటాల కార్యక్రమంలో చివరిదైన మహాధర్నా కార్యక్రమానికి ఈనెల 23 వ తారీఖున హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు ఉపాధ్యాయులు హైదరాబాద్ బాట పట్టక తప్పదని ధర్నాలు చేయకపోతే మన సమస్యలు పరిష్కారం కాదని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదిలి రావాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం చిన్న సూపు చూస్తుందని ఉపాధ్యాయుల విద్యారంగానికి ఎన్నికల సందర్భంగా అధికారం రాగానే మెరుగైన ఫిట్ మెంట్ పిఆర్ సీ ఇస్తానని పెండింగ్ లో ఉన్న కరువు



భత్యం డిఏ బకాయిలను వెంటనే చెల్లిస్తామని ఉపాధ్యాయులకు మెరుగైన సౌకర్యాలకు కోసం హెల్త్ కార్డులు కూడా పంపిణీ చేస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎక్కడో చెత్త బుట్టలో వేచారని ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను పట్టించుకోదని ఇక మన పోరాటాలే శరణ్యం తప్ప చేసేది ఏమీ లేదని ఉపాధ్యాయుల సమస్యలు కోసం అనేకసార్లు చర్చలు జరిపిన ప్రాతినిధ్యం చేసిన ఫలితం లేదని తప్పని పరిస్థితుల్లో ఉపాధ్యాయులు ఆందోళన బాట పట్టవలసిన సమయం ఆసన్నమైనదని ఉపాధ్యాయుల అధిక సంఖ్యలో కదిలి రావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోత్ బొజ్యా ఈసం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ మార్కెట్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు

**- రూ.30వేలకు అమ్ముకుంటున్న కోల్‌వాషరీ కాంట్రాక్టర్, ఇంజనీర్లు**

**- ఔట్‌సోర్సింగ్ కార్మికులపై కాంట్రాక్టర్, ఇంజనీర్ల వేదింపులు**

**- కారణం చూపకుండానే ఉద్యోగాలు తొలగిస్తున్న వైనం**

**- మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు**



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు21 ః**


సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో ఔట్‌సోర్సింగ్ కార్మికులపై రోజురోజుకు కాంట్రాక్టర్లు, సంబంధిత ఇంజనీర్ల వేదింపులు అధికమయ్యాయని ఐఎన్‌టీయూసీ మణుగూరు ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు ఆరోపించారు. గురువారం మణుగూరు మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో వాషరీప్లాంటు కార్మికులను ఆదుకోవాలని కోరుతూ ఏరియా డీజీఎం(పర్సనల్)కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వాషరీప్లాంటు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వినతిపత్రంలో వివరించారు. మణుగూరు పీకేఓసీ-2లోని వాషింగ్‌ప్లాంటులో కాంట్రాక్టు పొందిన మునిగాళ్ల రమేష్, ఇంజనీరు మనోహర్‌లు కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రోజూవారీగా వేదింపులను తీవ్రతరం చేస్తున్నారని ఐఎన్‌టీయూసీ ఆరోపించింది. గత కొన్ని సంవత్సరాలుగా వాషరీప్లాంటులో పనిచేస్తున్న సీనియర్ ఔట్‌సోర్సింగ్ కార్మికులపై ఈ వేదింపులు అధికమయ్యాయని, ఫైన్‌ల పేరుతో భారీ ఎత్తున వసూళ్లు జరుగుతున్నాయని, ఈ విధానం మారాలని, అందుకు తగురీతిలో చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఒక్కరోజు హాజరుకానందుకు రూ.580లు ఫైన్ కట్టకపోతే 45రోజులు డ్యూటీ నిలుపుదల చేసి, మీరు విధులకు సరిగ్గా హాజరుకానందున ఉద్యోగం నుంచి తొలగిస్తున్నామని ముగ్గురు కార్మికులను తొలగించి కొత్తవారిని పెట్టుకున్నారని ఇది చాలా దుర్మార్గమైన చర్య అని ఐఎన్‌టీయూసీ డీజీఎంకు వివరించింది. సింగరేణి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను కూడా బహిరంగ మార్కెట్‌లో అమ్మకానికి పెట్టి తొలగించిన సీనియర్ కార్మికుల స్థానంలో రూ.30వేలకు ఉద్యోగాలు అమ్మి కొత్తవారిని పనిలోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, కార్యదర్శి ఎస్.గట్టయ్యయాదవ్‌లు పేర్కొన్నారు. ప్రధానంగా ఇంజనీర్లకు, కాంట్రాకర్లకు ఉన్న అంతర్గత ఒప్పందాల్లో భాగంగా ఈ చర్యలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. కాంట్రాక్టర్ మునిగాల్ల రమేష్ డబ్బులకు ఆశపడి బయటివారికి ఉపాధి కల్పించడం కోసం గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న వారిని తీసివేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. సెక్షన్ ఇంజనీర్లు సుదర్శన్‌రెడ్డి, మనోహర్‌లు ఈచర్యలను అడ్డుకోకపోవడం ఐఎన్‌టీయూసీ మరోరకంగా భావించవలసి వస్తుందన్నారు. బేస్‌వర్క్‌షాప్ ఇంజనీర్లు కాంట్రాక్టర్లకు మద్దతునివ్వడం మానుకోవాలని హెచ్చరించారు. కాంట్రాక్టర్ మునిగాళ్ల రమేష్ దాష్టీకానికి బలైపోయిన వేర్పుల సామ్యేల్, వేర్పుల నాగేశ్వరరావు, మంచాల మహర్షిలను తక్షణమే పనిలోకి తీసుకొని నష్టపోయిన వేతనాన్ని తిరిగి ఇప్పించే విధంగా కాంట్రాక్టర్‌ను సింగరేణి యాజమాన్యం ఆదేశించాలని ఏరియా డీజీఎం(పర్సనల్)ను కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీ కంపెనీల్లో స్థానికులకు 80శాతం ఉపాధి కల్పించాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఇఫ్టూ నాయకుల వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 21 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఓబీ కంపెనీల్లో భూనిరానఇసిత, ప్రభావిత, స్థానిక యువతకు 80శాతం ఉపాధి కల్పించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా




నాయకులు నాగేశ్వరరావు, ఆంగోత్ మంగీలాల్, నాగార్జున, లాలయ్య, భద్రయ్య, ప్రణయ్, కాంతారావు, వెంకట్రావు, వీరస్వామి, చంద్రం, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




# పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:**

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో గురువారం దేవస్థాన ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు 108 సువర్ణ పుష్పాలతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు చేరశారు. అదే విధంగా మాసశివరాత్రి సందర్భంగా పెద్దమ్మగుడిలో రుద్రహోమం నిర్వహించారు. మేళతాళాలతో, వేద మంత్రాలతో అమ్మవారి, స్వామివారి ఉత్సవ మూర్తులను దేవాలయం నుంచి యాగశాలకు తీసుకొచ్చి మండపారాధన, గణపతి పూజలు చేశారు.

# అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే పాయం



**ఆళ్లపల్లి ఆగష్టు 21 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం పర్యటనలో అభివృద్ధి పనులను శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా పాతూరు, రామంజిగూడెం, రాఘవపురం, పంచాయతీ గ్రామాలలో సిసి రోడ్లను ప్రారంభోత్సవం చేశారు. మర్కోడు గ్రామపంచాయతీలో పెద్దూరు పాతూరు మధ్యలో ఉన్న కల్వర్టు బ్రిడ్జిని ప్రారంభోత్సవం చేశారు. మండల కేంద్రంలో ప్రజలకు కోసం మరుగుదొడ్లను 3 లక్షల రూపాయలతో మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని మీరందరూ చూస్తూనే ఉన్నారని ఇప్పటికి ఇందిరమ్మ ఇళ్ల ప్రతి గ్రామంలో ప్రజలు కట్టుకుంటున్నారని ప్రతి గ్రామాలలో ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చినటువంటి గృహాలే తప్ప ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా ఏ గ్రామంలో కూడా ఇండ్లు నిరుపేదలకు ఇచ్చిన దాఖలాలు లేవని ఇందిరామరాజ్యంలోనే ప్రతి గ్రామంలో ఇందిరమ్మ గృహాలు ప్రజలు కట్టుకుంటున్నారని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మండలాలలో గ్రామాలలో ఇందిరమ్మ రాజ్యంలోనే జరుగుతున్నాయని ప్రజలందరూ గమనించుకోవాలని గ్రామాలలో ఏ సమస్యలు ఉన్న అధికారులకు కానీ లేదా తక్షణమే మా దృష్టికి తీసుకురావాలని ప్రజల కోసం వారి అభివృద్ధి పనుల కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి పనులకు సంబంధించిన అధికారులు ఎంపీడీఓ శ్రీను మండల అధ్యక్షుడు పాయం రామ నరసయ్య మాజీ ఎంపీపీ పెనగట్ల పాపారావు పడిగే సమ్మయ్య మండల నాయకులు వాసం శ్రీకాంత్ భరత్ భూర్ణ రవి రాము. పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని ప్రెస్ క్లబ్ ఎన్నిక..

**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 21:**

చింతకాని మండలం నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా లింగం రాంబాబు చిట్టూరి నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం చింతకాని మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా లింగం రాంబాబు (నవభూమి) ప్రధాన కార్యదర్శిగా చిట్టూరి నరేష్ (ప్రజాపక్షం) ఉపాధ్యక్షులుగా పెరిక నాగేశ్వరరావు తో పాటు మరో ఎనిమిది మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతామని ఇండ్ల స్థలాల సాధన కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సభ్యులు గార్లపాటి రమేష్ జర్నలిస్టులు కే రామారావు మందా శివకృష్ణ పెరిక నాగేశ్వరరావు, అలవాల వెంకట నరసయ్య,నరసింహారావు, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి..

## - ఇంటింటి సర్వే ద్వారా ఆరోగ్య స్థితి తెలుసుకోవాలి

**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 21 :**



ప్రస్తుతం సీజనల్ వ్యాధులు పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి కళావతి తెలిపారు మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్ ఆకస్మిక తనిఖీ గురువారం చేసినారు ఈ తనిఖీలో భాగంగా ఫీవర్ సర్వే తనిఖీ చేసి , రికార్డులను పరిశీలించినారు డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలను ఏ విధంగా జరుగుతున్నాయని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. తదనంతరం



చింతకాని వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ అక్కడ ఉన్న పల్లె దవఖాన డాక్టర్ వైద్య సిబ్బందితో మిగిలిన వైద్య కార్యక్రమంలో మీద సమీక్ష నిర్వహించినారు అందులో భాగంగా ముఖ్యంగా సీజన్లో వచ్చేటువంటి మలేరియా డెంగు చికెన్ గున్యా జాండీస్ మొదలైన జబ్బులు రాకుండా ముందుగానే అరికట్టే విధంగా గ్రామాలలో ముందస్తు చర్యలుగా ఇంటింటి సర్వే నిర్వహించి డైలీ కార్యక్రమం నిర్వహించవలసిందిగా తెలియజేసినారు అనంతరం గర్భిణీ స్త్రీలు 100 రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా సాధారణ ప్రసవాలు చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అయ్యే విధంగా ఏదైనా ఐరిస్కు కేసు ఉంటే జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయవలసిందిగా వందకు వందశాతం ప్రసనాలు జరిగే విధంగా సమీక్షలో కఠినంగా అదేవిధంగా ఉద్యోగంలో అలసత్వం వేయిస్తే కఠిన చర్యలు ఉంటాయని సూచించినారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అల్తాఫ్, సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

## - జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత

**ముదిగొండ ప్రభాతవార్త, ఆగస్టు 21 :**

ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం, ఖానాపురం, పండ్రేగుపల్లి గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత పరిశీలించారు. లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ, పారిశుద్ధ్య కార్యక్రమాలు, జ్వరాల సర్వే, డెంగ్యూ నివారణ చర్యలు, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఎంపీవో వాల్మీకి



కిషోర్, హౌసింగ్ ఏఈ సతీష్, గ్రామ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

## - ప్రజలకు ఎటువంటి ఆటంకం కలుగజేయరాదు

## - మండపంలో విలువైన వస్తువులు పెట్టరాదు

## - విద్యుత్ అధికారుల అనుమతి తప్పనిసరి

## - ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి

## - అంతా కమిటీ వారే బాధ్యత వహించాలి

## - బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న

**బోనకల్, ప్రభాతవార్త :**

మండలంలో వివిధ గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహించదలచిన వారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలని బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న అన్నారు. ఆ కమిటీ వారిదే పూర్తి బాధ్యత తీసుకోవాలని, కమిటీ సభ్యుల వివరాలను పోలీస్ స్టేషన్ నందు తప్పనిసరిగా ఇవ్వాలని తెలియజేశారు. అదేవిధంగా పబ్లిక్ ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేయువారు సంబంధిత పంచాయితీ వారి అనుమతి తీసుకోవాలని తెలిపారు. సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసేవాళ్లు స్థల యజమాని అనుమతి తప్పనిసరిగా పొందవలెనన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేయు ప్రదేశాలలో ప్రజలకు, ట్రాఫిక్ కు ఎటువంటి ఆటంకాలు కలగజేయరాదని తెలిపారు. పోలీస్ స్టేషన్ ద్వారా డీఎస్పీ వద్ద అనుమతి తీసుకుని మాత్రమే మైకులు సౌండ్ బాక్స్ లు వంటివి పెట్టుకోవాలన్నారు. ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా సౌండ్ పెట్టాలన్నారు. గణేష్ ఉత్సవాలలో డీజీలకు అనుమతి లేదని తెలిపారు. ఈ విషయం ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు. అదేవిధంగా రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు.



మండపంలో హుండీలు విలువైన వస్తువులు పెట్టుకున్న ఎడల వాటి పూర్తి బాధ్యత కమిటీ వారే తీసుకోవాలని, విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ అధికారులు నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలి. ఎటువంటి షార్ట్ సర్క్యూటలకు తావు ఇవ్వకుండా లైటింగ్ పెట్టుకోవాలి. ఇతర మతాల వారికి గాని ప్రార్ధన మందిరాలకు గాని ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. విభేదాలకు చోటు ఇవ్వకుండా శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి. సాంస్కృతిక కార్యక్రమాలు పేరిట అశ్లీల నృత్యాలు రికార్డింగ్ డాన్సులు, కొజ్జా మేళములు వంటివి జరిపినట్లయితే తగిన చట్టమైన చర్యలు తీసుకొనబడును. బలవంతంగా ఎవరినైనా చందాలు వసూలు చేస్తే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకున్న బడును. మండపానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లు బారికేళ్ళు వంటివి ముందుగానే పెట్టుకోవాలి. ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఊరేగింపు సమయంలో నిమజ్జనం చేయడానికి వెళ్ళు సమయంలో మద్యం వంటివి సేవించకుండా శాంతిభద్రతలు కి భంగం కలిగించడం వంటివి చేయరాదు. అటువంటివారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకొనబడును. ముందుగానే పోలీస్ వారికి తెలియజేసి ఊరేగింపులో ఉపయోగించే వాహనాల డ్రైవర్ల ఆధారాలు పోలీసు వారికి ఇవ్వాలని తెలియజేశారు.




# భద్రత కోసం గణేష్ మండపాల ఆన్లైన్ నమోదు

## - పోలీసుల విజ్ఞప్తి

**ముదిగొండ ప్రభాతవార్త, ఆగస్టు 21 :**



గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి ఖమ్మం రూరల్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మండప నిర్వాహకులు తప్పనిసరిగా వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో వివరాలు నమోదు చేసి సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు అప్లికేషన్ అందించాలని రూరల్ ఏసిపి బి.తిరుపతి రెడ్డి తెలిపారు. మండపాల వద్ద ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసుకోవాలి. విద్యుత్ కనెక్షన్‌ను విద్యుత్ శాఖ అనుమతితోనే తీసుకోవాలి. డీజేలకు అనుమతి లేదని, రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్లు వాడరాదని పోలీసులు స్పష్టం చేశారు. మద్యం, జూదం, అసభ్యకర నృత్యాలు, ఇతరులను కించపరిచే ప్రసంగాలు నిషేధమని తెలిపారు. నిమజ్జన శోభాయాత్రలను నిర్ణీత సమయానికి పూర్తిచేయాలని, టపాసులు పేల్చరాదని, అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారమివ్వాలని సూచించారు. శాంతి భద్రతలు కాపాడేందుకు నియమ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఎసిపి. తిరుపతి రెడ్డి, ముదిగొండ సీఐ ఓ. మురళి విజ్ఞప్తి చేశారు. భద్రత కోసం గణేష్ మండపాల ఆన్లైన్ నమోదు – పోలీసుల విజ్ఞప్తిముదిగొండ ప్రభాతవార్త, ఆగస్టు 21 : గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి ఖమ్మం రూరల్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మండప నిర్వాహకులు తప్పనిసరిగా వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో వివరాలు నమోదు చేసి సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు అప్లికేషన్ అందించాలని రూరల్ ఏసిపి బి. తిరుపతి రెడ్డి తెలిపారు. మండపాల వద్ద ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసుకోవాలి. విద్యుత్ కనెక్షన్‌ను విద్యుత్ శాఖ అనుమతితోనే తీసుకోవాలి. డీజేలకు అనుమతి లేదని, రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్లు వాడరాదని పోలీసులు స్పష్టం చేశారు. మద్యం, జూదం, అసభ్యకర నృత్యాలు, ఇతరులను కించపరిచే ప్రసంగాలు నిషేధమని తెలిపారు. నిమజ్జన శోభాయాత్రలను నిర్ణీత సమయానికి పూర్తిచేయాలని, టపాసులు పేల్చరాదని, అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారమివ్వాలని సూచించారు. శాంతి భద్రతలు కాపాడేందుకు నియమ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఎసిపి. తిరుపతి రెడ్డి, ముదిగొండ సీఐ ఓ.మురళి విజ్ఞప్తి చేశారు.

# ఐదు సంవత్సరాలలోపు స్కూల్‌కు పిల్లల కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు

**బోనకల్, ప్రభాతవార్త :** ఆధార్ నమోదు కేంద్రాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని బోనకల్లు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ఐదు సంవత్సరాల లోపు స్కూల్ పిల్లలకు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటివరకు పిల్లలకు ఆధార్ నమోదు కానీ వారి కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని 22 గ్రామాలలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఆధార్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు సంబంధించిన జనన ధ్రువీకరణ పత్రంతో పాటు నివాస ధ్రువీకరణ పత్రాలను తల్లిదండ్రులు వెంట తీసుకు రావాలని సూచించారు.



# భద్రాద్రి కొత్తగూడెం ప్రెస్ క్లబ్ నిర్వహణ కమిటీ ఏర్పాటు

**కొత్తగూడెం, ఆగస్టు 21 – ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన భద్రాద్రి కొత్తగూడెం ప్రెస్ క్లబ్ నిర్వహణ కమిటీ ఏర్పాటు అయింది. కొత్తగూడెం పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో ప్రింట్ మీడియా జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటు అవశ్యకతపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ప్రెస్ క్లబ్ కొనసాగించేలా ప్రింట్ అండ్ ఎలక్రానిక్ మీడియా ప్రతినిధులతో ప్రెస్ క్లబ్ కార్యనిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. ప్రెస్ క్లబ్ ఏర్పాటుపై ఇష్టాగోష్టి చర్చలు నడిచినా అనంతరం అందరి అభిప్రాయాలను సేకరించారు. చివరగా అందరి ఏకాభిప్రాయం మేరకు ప్రెస్ క్లబ్ కార్యనిర్వాహణకు ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో గౌరవ సహలాదారుడిగా సీనియర్ జర్నలిస్ట్ లోగాని శ్రీనివాస్, నిర్వాహణ కమిటీ సభ్యులుగా ఇమ్మంది ఉదయ్ కుమార్, పోతు రాజేందర్, బి. శంకర్, దాసరి వెంకటేశ్వరరావు( డివి), మంద రాజేష్ కుమార్, ఎర్ర నాగేశ్వర్ (ఈశ్వర్)లను ఎంపిక చేశారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ప్రెస్ క్లబ్ నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా, ప్రెస్ క్లబ్ సభ్యత నమోదు, ప్రెస్ క్లబ్ నిర్వహణ, ప్రెస్ మీట్లు, రిపోర్టర్ల సంక్షేమంతో పాటు కార్యాచరణకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రెస్ క్లబ్ నిర్వహణకు అధ్యయనం చేసి నేటి పరిస్థితులకు అనుగుణంగా విధి విధానాలను రూపొంచడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుతానికి జిల్లా కోర్టు సమీపంలోని ప్రెస్ క్లబ్ ను తక్షణమే పునరుద్ధరించి కమిటీ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశాలు జరిగెల చర్యలు తీసుకుంటామని కమిటీ సభ్యులు వెల్లడించారు. స్టాఫ్ రిపోర్టర్లు సతీష్, కృష్ణ గోవింద్, కాగితపు వెంకటేశ్వర్లు, అప్పడి లక్ష్మణ్, హెచ్ సత్యనారాయణ(సతీష్), అశోక్, అరుణ్ కుమార్, నరసింహారావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, బాధ్యులు, రెడ్డిమ ల్ల నవీన్, తలారి రవి కుమార్, శివకుమార్, సీనియర్ రీపోర్టర్లు , మోటమర్రి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# నిర్లక్ష్యపు నీడలో విద్యుత్ అధికారులు

- విద్యుత్ పోల్ విరిగి 16 రోజులైనా పట్టించుకోని దుస్థితి...
- ఆందోళన చెందుతున్న రైతన్నలు
- రేపు మాపో అంటూ పబ్బం గడుపుకుంటున్నరని ఆవేదన...

**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 20 :**



విద్యుత్ శాఖ మంత్రి ఈలాకాలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా విరిగిన విద్యుత్ స్తంభం చూస్తే స్పష్టంగా కనిపిస్తుంది దీని బట్టి చూస్తే మండలంలో విద్యుత్ అధికారులు ఉన్నా లేనట్లుగానే ఉంటుందనే నానుడి వాదనా లేకపోలేదు కనీసం 16 రోజులైనా గాని విరిగిన విద్యుత్ స్తంభం నిర్మించడం గాని దానికి తీగలు వేసి విద్యుత్ సరఫరా అందించలేదంటే వారి పని విధానం ఎ మేరకు ఉందో దాని బట్టి చూస్తే అర్థమవుతుంది విద్యుత్ అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన గాని నిర్లక్ష్యపు సమాధానాలతో విసుకు చెందుతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నరు మండలంలోని పాతర్లపాడు నుండి గోవిందపురం ఎల్ గ్రామం కు వెళ్లే రహదారి వెంట ఉన్నటువంటి విద్యుత్ స్తంభంను మట్టి లారీ ఢీ కొట్టటంతో విద్యుత్ స్తంభం 16 రోజులు క్రితమే విరిగిపోయిన సంగతి తెలిసిందే దీంతో పాతర్లపాడు ,రామాపురం గ్రామాలకు చెందిన రైతులు పంట పొలాల్లో విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు గురవుతున్నామని



రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనీసం విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చినా గాని రేపో మాపో వస్తామంటూ పబ్బం గడుపుకుంటున్నారు తప్ప మా సమస్యను పరిష్కరించే వారే లేరని వారు తెలిపారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి విరిగిన విద్యుత్ స్తంభాన్ని నిర్మించి విద్యుత్ సరఫరా అందించాలని రైతులు కోరుతున్నారు.

## వరి నాటు వేసుకోవటానికి విద్యుత్ సరఫరా లేదు

**- మంద సతీష్ రామాపురం గ్రామ రైతు**

16 రోజుల నుంచి నాకు ఉన్నటువంటి వరి పొలంలో నాటు వేసుకోవాలంటే విద్యుత్ అంతరాయం ఉందని పొలం లో నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నమాని ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ సరఫరా ఇస్తే వరి పంట వేసుకుంటనని ఆయన తెలిపారు.

# యూరియాకు బదులుగా నానోయూరియాను వాడాలి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 21 ః**

యూరియాకు బదులూ తక్కవ ఖర్చుతో నానో యూరియాను వాడాలని మణుగూరు వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు పీఏసీఎస్ కార్యాలయంలో రైతులతో మాట్లాడారు. నానోయూరియా వాడడం వలన పంటల దిగుబడి పెరుగుతుందని, పంటలకు అవసరమైన నత్రజనని సమృద్ధిగా అందిస్తుందని చెడుప్రభావాలు లేకుండా తక్కువ మోతాదులో ప్రభావం ఉంటుంది తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా



భారతదేశంలో ఇఫ్కో సంస్థ దీనిని అభివృద్ధి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన వసతి గృహాలను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో

- ప్రభుత్వ మేను వసతి గృహాల్లో అమలు చేయాలి: పీవో



**సత్తుపల్లి ఆగస్టు 21 ప్రభాతవార్త:** సత్తుపల్లి లోని గిరిజన సంక్షేమ బాలురు, బాలికల పి ఎం హెచ్ వసతి గృహాలను భద్రాచలం ఐటిడిఎ పిఒ బి రాహుల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహాల లోని డార్మెటరీ, వంట గదులు, సామాన్లు భద్రపరిచే స్టోర్ రూమ్ లుపరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం పిల్లలకు సమయానుకూలంగా ఆహారము అందిస్తున్నది లేనిది విద్యార్థిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున ప్రతిరోజు మెనూ ప్రకారం తప్పనిసరిగా వేడిగా వండిన ఆహారాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందించాలని, ఇటీవల భద్రాచలం గురుకులం, కల్లూరు ఆశ్రమ పాఠశాలలో ఆహారం సరిగా లేనందున పిల్లలు అస్వస్థకు గురైన విషయాన్ని సంబంధిత వార్డెన్ లో దృష్టిలో పెట్టుకొని, జిసిసి ద్వారా సరఫరా చేసే నిత్యవసర సరుకులను పూర్తిస్థాయిలో చెక్ చేసుకున్న తర్వాతనే తీసుకోవాలని, డేట్ అయిపోయిన ఆహార సామాగ్రి ఏమైనా ఉంటే వెంటనే తీసివేయాలని అన్నారు. స్టోర్ రూమ్ లో నాసిరకం సరుకులు కొన్ని ఉండడంతో స్టోర్ లో ఉన్న సరుకుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వార్డన్లకు పిఒ సూచించారు. కూరగాయలు వారానికి సరిపడా కాకుండా రెండు మూడు రోజులకు ఒకసారి తాజా కూరగాయలను మాత్రమే తీసుకొని రావాలని, ప్రతిరోజు అందించే పండ్లు వివిధ రకాలు మంచిగాఉన్నవి తీసుకొని విద్యార్థులకు అందించాలని, వంట చేసే సిబ్బంది శుభ్రతను పాటించాలని, ప్రతిరోజు వంటగది పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు చదివే సబ్జెక్టులతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు చదివి పరీక్షలు బాగా రాసేలా చూడాలని అన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ లు రాములు, మాధవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో గోదావరి ప్రవాహాన్ని పరిశీలించిన అధికారులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 21 ః**



మణుగూరు మండలంలోని కమలాపురం, కొండాయిగూడెం, చినరావిగూడెం గ్రామాల్లో గురువారం మండల అధికారులు పర్యటించి గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, సీఐ పాటి నాగబాబు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎస్సై రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే కుట్రలను తిప్పికొట్టాలి

**- దొంగల కోటయ్య సంస్కరణ సభలో సీపీఐ(ఎం)**

**కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

**ఖమ్మం ఆగస్టు 21, ప్రభాతవార్త:**

ప్రజలందరికీ దేశానికి ఉపయోగపడే చట్టాలు చేయాల్సిన పార్లమెంట్.. చట్టపరమైన విధానాలను తప్పించుకునే దిశగా బిల్లులు తీసుకొస్తోందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం వ్యాఖ్యానించారు. అవినీతి వంటి తీవ్రమైన నేరారోపణలతో 30 రోజుల పాటు కస్టడీలో ఉంటే ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రినైనా పదవిలో నుంచి తీసివేసే బిల్లును కేంద్రం పార్లమెంట్ లో బుధవారం ప్రవేశపెట్టిందన్నారు. నేరం రుజువై ఐదేళ్ల పాటు శిక్షపడే అవకాశం ఉండే సెక్షన్లు ఉన్న కేసులో నిందితులు ఎవరైనా 30 రోజుల పాటు బెయిల్ లేకుండా జైలులో ఉంటే పదవి నుంచి తొలగించవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులకు ఈ బిల్లు ఓ నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోయటమే లక్ష్యంగా ఈ బిల్లును కేంద్రం తీసుకొచ్చిందని ఖండించారు. పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ అధ్యక్షతన టేకులపల్లి గోశాల సమీపంలో గురువారం ఏర్పాటు చేసిన దొంగల కోటయ్య సంస్కరణ సభలో తమ్మినేని ప్రసంగించారు. అవినీతి, మర్డర్లు, రేపు చేసినవారు ఎవరైనా శిక్ష పడే గొప్ప చట్టంగా సామాన్య జనం భావించే ఈ చట్టం... వాస్తవానికి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్య అని వివరించారు. ప్రతిపక్షాలను లోబర్చుకొని బీజేపీ కాళ్లమీద పడవేసుకునేందుకు ఈ బిల్లు దోహదపడుతుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మురికున్న నేతలు బీజేపీలో చేరగానే నిర్మాతో శు ద్ధి చేసినట్టుగా ఆ పార్టీ తీరు ఉండన్నారు. ఎన్నిచేసినా ప్రతిపక్షపార్టీలు అధికారంలోకి వస్తే ఈ 30 రోజుల కస్టడీ కేసు ఆధారంగా దక్కలో వేసి అనర్హత వేటు వేస్తారన్నారు... పెట్టుబడిదారి లక్షణాల్లో భాగమే ఈ కుట్రలుఈ బిల్లు మోడీ బుర్రలో పుట్టిన ఆలోచనో... అమితే చేస్తున్న కుట్రో... ఏ సుప్రీంకోర్టో చేస్తున్న గారడీ కాదని పెట్టుబడిదారుల సహజ లక్షణమే ఇదని తమ్మినేని అన్నారు. కమ్యూనిస్టులను మించిన మానవతావాదులు ఎవరూ లేరన్నారు. కమ్యూనిస్టుల పై బూర్జువపార్టీలు జాలి, దయ లేని మనుషులుగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు.. మనుషులందర్నీ ప్రేమించే లక్షణం కమ్యూనిస్టులదన్నారు. పేద, ధనిక, కుల, మత, లింగ తారతమ్యాలు లేని సమానత్వ ధోరణే కదా..! కమ్యూనిజం అన్నారు. కమ్యూనిస్టులు కోపం, ద్వేషం పెట్టుబడిదారి వ్యవస్థపైనే అన్నారు. సమానత్వానికి ఆటంకం కల్పించే పెట్టుబడిదారి సమాజాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. జయాపజయాలు, ఆర్థిక తారతమ్యాలతో నిమిత్తం లేకుండా ఆశయ సాధన



కోసం తుదికంటా నిలబడేవారు కమ్యూనిస్టులన్నారు. అలాంటి ఉద్యమ స్ఫూర్తి ఉన్న నేత దొంగల కోటయ్యఅని తెలిపారు. అంతకుముందు కోటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు... ఈ కార్యక్రమం లో దొంగల కోటయ్య కుమారుడు, ఖానాపురం హవేలీ కార్యదర్శి తిరుపతిరావు, వ్యవసాయ కార్మికసంఘం జాతీయ కార్యదర్శి బి. వెంకట్ , కేంద్ర కమిటీ సభ్యులు ఎం.సాయిబాబు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు రాజారావు, పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, అల్లుడు డాక్టర్ అల్లాడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






## పిన్ని రామారావు దశదినకర్మకు హాజరైన జర్నలిస్టులు

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 21 ప్రభాతవార్త:**



సీనియర్ జర్నలిస్టు వార్త రిపోర్టర్ పిన్ని సత్యనారాయణ బ్రదర్ పిన్ని రామారావు చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామంలో గురువారం జరిగిన దశదినకర్మ కు అర్బన్ జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పిన్ని రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పిన్ని రామారావు కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఈ దశదినకర్మకు సీనియర్ పాత్రికేయులు సాక్షి రిపోర్టర్ మాదినేని శ్రీనివాస్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ బోయిన కృష్ణ, నినాదం రిపోర్టర్ కట్టెకుల నాగార్జున, ఆంధ్రప్రభ రిపోర్టర్ కట్టెకుల మల్లికార్జున్, దిశ రిపోర్టర్ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు బిడ్డ పిన్ని రామారావు దశదినకర్మకు హాజరైన శెట్టి రంగారావు

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 21 ప్రభాతవార్త:**



వార్త పేపర్ సీనియర్ పాత్రికేయులు పిన్ని సత్యనారాయణ బ్రదర్ పిన్ని రామారావు దశదినకర్మకు కాపు సంఘం రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ పిన్ని కోటేశ్వరరావు పాపడపల్లి మాజీ సర్పంచ్ దుంపటి నగేష్ దశదిన కర్మకు హాజరయ్యారు . ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, సీనియర్ జర్నలిస్టు కూరాకుల గోపి మాట్లాడుతూ పిన్ని రామారావు రైతు బిడ్డగానే కాకుండా ఖమ్మం రిటైల్ కూరగాయల మార్కెట్లో చురుకైన పాత్ర పోషించారని, ఆయన అంచలంచలిగా ఏదిగారన్నారు. ఆయన పుట్టిన గ్రామానికి కాకుండా మార్కెట్ కు ఎనలేని సేవ చేశారని అన్నారు.

## నేడు కల్లూరులో మంత్రి పర్యటన

**కల్లూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్మ ట్టా దయానంద్ విజయ్ కుమార్ నేడు కల్లూరులో పర్యటించనున్నట్లు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజప్రభాకర్ చౌదరి తెలిపారు. ఉదయం 10:00 గంటలకు కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆర్డీవో ఆఫీస్ ప్రక్కన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లైబ్రరీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్నారని, కావున నియోజకవర్గ,మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు హాజరు కావాలని చైర్మెన్ కోరారు.

# కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే..

**- పది లక్షల సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..**

**- కార్మికులకు రైన్ కోట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే...**








**సత్తుపల్లి ఆగస్టు 21 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లో 55 లక్షల రూపాయలు సింగరేణి నిధులతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ గురువారం ప్రారంభించారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు మోలిక సదుపాయాలు కల్పించాలని ఉద్దేశంతో అన్ని కులాలకు ఉపయోగపడే విధంగా ఈ కమ్యూనిటీ ఆలు నిర్మించడం జరిగిందని దీన్నే అన్ని కులాలవారు ఉపయోగించుకోవచ్చు అని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ అన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 28 మంది లబ్ధిదారులకు 9 లక్షల 88,500 విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద గురువారం అందజేయడం జరిగింది. అనారోగ్యాలకు గురై హాస్పిటల్ లో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాల వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగిస్తున్న కార్మికులకు వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను మున్సిపల్ కమిషనర్ కే నరసింహ సమక్షంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కార్మికులకు రైన్ కోట్స్ ను పంపిణీ చేయడం జరిగింది. మున్సిపాలిటీలోని అన్ని వీధులలో కార్మికులు వేలపాల లేకుండా పనులు చేస్తున్న మహిళా పురుష కార్మికులకు వర్షంలో తడవకుండా ఉండేందుకు గాను ఈ రైన్ కోట్స్ నుమున్సిపల్ శాఖ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, జేవిఆర్ ప్రాజెక్ట్ అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాదు, ఎస్ ఈ సివిల్ రవికుమార్, ఎస్సై ప్రదీప్, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, దొడ్డ శ్రీనివాసరావు, ఎండి కమల్ పాషా, పింగళి శామ్యూల్, దూదిపాల రాంబాబు, మానుకోట ప్రసాదు, అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**- సిఐటియు డిమాండ్**



కరకగూడెం, ప్రభాతవార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా నేటికీ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని హామీల అమలుకై పంచాయతీ కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధమవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం గుమ్మడవెల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి వేతనాలు క్రమం తప్పకుండా బ్యాంకు ద్వారా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు .వారికి పిఆర్సి అమలు చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ ,రిటైర్మెంట్ బెనిఫిట్ తదితర సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా గుమ్మడవెల్లి కృష్ణ,అధ్యక్షులుగా గాంధర్ల ధనంజయ్, ప్రధాన కార్యదర్శిగా చర్ప సాంబశివరావు, ట్రెజరర్ గా ఉప్పలి సాంబశివరావు లతోపాటు పదిమంది ని కమిటీ సభ్యులుగా కంగాల సురేష్,వడ్లకొండ శ్రీను,కొమరం ప్రశాంత్,మెంతిని శంకర్,కల్లూరి రమేష్ నిట్టా ప్రసంగిలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు కొమరం కాంతారావు తదితరులు పాల్గొన్నారు.




## గోదావరి ముంపు ప్రాంతాలలో తహశీల్దార్ పర్యటన



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 21 :**

అశ్వాపురం, మండల పరిధిలోని నెల్లిపాక పంచాయితీ లో అశ్వాపురం తహశీల్దార్ మణిధర్ గురువారం గోదావరి వరదల కారణం గా పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ గ్రామస్థులతో మాట్లాడుతూ ఎగువున కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి కి భారీగా వరదనీరు వస్తున్న క్రమంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, వరదనీరు పెరుగుతున్న క్రమంలో ప్రజలు వారి పశువులను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వరద ఉధృతి పెరిగే క్రమంలో ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి రావాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లిపాక ఆర్ ఐ లావణ్య, నెల్లిపాక గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరదల నేపథ్యంలో ప్రత్యేక బందోబస్తు స్వయంగా పర్యవేక్షించిన సిఐ



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 21 :**

గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో అశ్వాపురం సిఐ జి.అశోక్ రెడ్డి ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.వరద ప్రాంతాలను స్వయంగా పర్యటించి ప్రజలకు ఏ సమస్యలు రాకుండా,ప్రమాదాలకు గురికాకుండా తగు సూచనలు,సలహాలు ఇచ్చారు,రామచంద్రాపురం స్టేజి వద్ద భద్రాచలం వెళ్ళు రహదారిపై కడియాల బుడ్డి వాగుకు వరద ఉధృతి పోటెత్తడంతో రాకపోకలు నిషేధించి ట్రాఫిక్ ను మళ్లించారు.ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే 100 నెంబర్ కు డయల్ చెయ్యాలని తక్షణమే అందుబాటులో ఉంటామని తెలియపరిచారు.

## పంట పొలాలను ముంచెత్తిన గోదావరి



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 21 :**

అశ్వాపురం మండలంలో గోదావరి వరద గోదావరి పరివాహక ప్రాంతాల్లో పంట పొలాలను ముంచెత్తింది.గోదావరి వరదకు వరి, ప్రత్తి తదితర పంటలు మునిగిపోయాయి.బుధవారం ఉదయం నుండి వేగంగా పెరిగిన వరద ఉధృతి గురువారం సాయంత్రం వరకు నెమ్మదిగా పెరుగుతుంది.ఈ వరద కారణంగా మొండికుంట నుండి భద్రాచలం వయా నెల్లిపాక,రామచంద్రాపురం స్టేజి వద్ద కడియాల బుడ్డి వాగు వద్ద వరద ఉప్పొంగటంతో రాకపోకలను నిలిపివేశారు,మండలంలో అమ్మెర్ద నుండి అమ్మగారిపల్లి, బట్టిలగంపు నుండి రామ్ నగర్ వెళ్ళే రహదారుల పైకి వరద నీరు చేరటంతో అధికారులు ట్రాక్టర్లు అడ్డుపెట్టి రాకపోకలను నిషేధించారు.ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు వరద ఉధృతి పై తగు సమాచారం ఇస్తూ అప్రమత్తం చేశారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్నదగ్గర బందోబస్తు నిర్వహించారు. రామచంద్రాపురం, నెల్లిపాక, మల్లెలమడుగు, అమ్మెర్ద, బట్టెలగుంపు, ఆనందాపురం, చింతిర్యాల, తగితర గ్రామాల్లో పంటలు వరద ముంపుకు గురైనాయి.గురువారం సాయంత్రానికి వరద నెమ్మదిగా పెరుగుతూ శాంతించటంతో అధికారులు, ప్రజలు, రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన బిఆర్ఎస్ నాయకులు



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 21 :**

గోదావరి పరివాహక ప్రాంతలలో వరదకు గురైన పంట పొలాలను పరిశీలించిన బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు అమ్మగారిపల్లి, అమ్మెర్ద, బట్టెలగుంపు, ఆనందాపురం, చింతిర్యాల, రామచంద్రాపురం కడియాల బుడ్డి వరద ప్రాంతం, నెల్లిపాక గ్రామ పంచాయతీలలో ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద ముంపుకు గురైన పంట పొలాలను సర్వే చేపించి రైతులకు జరిగిన నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.అలాగే వరద పెరుగుతున్న కారణంగా ముంపు ప్రాంత ప్రజలకు పునరావాస కేంద్రాలను గుర్తించి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,నియోజక వర్గ యస్ సి సెల్ అధ్యక్షుడు వెన్నా అశోక్ కుమార్,సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ గొర్రెముచ్చు వెంకటరమణ,పిఎసి ఎస్ డైరెక్టర్ మంద్రూ రామకృష్ణ ,పాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు21 :** రాష్ట్ర బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావును హైదరాబాద్‌లో గురువారం మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బ్రాంచి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, రామాచారి, మస్తాన్, ముఖేష్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల బకాయి చలనాలు చెల్లించండి

**- ఎస్సై సురేష్**

పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 21:



వాహనదారులు తమ గతంలోని బకాయి చలానాలు సకాలంలో చెల్లించాలని ఇ బయ్యారం ఎస్ఐ సురేష్ సూచించారు.ఎస్ ఐ సురేష్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ రాంబాబు ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గురువారం వాహనల తనిఖీ చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనాలకు సంబంధించిన గతంలో విధించిన చలనాలను తనిఖీ చేశారు.ఈ చలాన్ యాప్ తో చెక్ చేసి ఫైన్ చెల్లించాలని సూచించారు. వాహనదారులు విధిగా అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు ఉపేందర్,సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి పనుల జాతర గ్రామసభలు

**- ఎంపీఓ వెంకటేశ్వరరావు**



పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 21:

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పనుల జాతర గ్రామసభలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయని మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరావు తెలిపారు. కార్యక్రమాన్ని మండల పరిధిలోని 23 గ్రా మపంచాయతీలలో నిర్వహిస్తున్నట్లు గురువారం ఆయన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలిపారు.ఎంపీడీవో సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు పనుల జాతర గ్రామసభలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. గ్రామపంచాయతీలలో జరిగిన అభివృద్ధి పనులు,ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల అభివృద్ధి పనులపై గ్రామసభలో కార్యదర్శులు స్థానిక ప్రజలకు వివరిస్తారని తెలియజేశారు.నేడు సీతారాంపురంలో నిర్వహించే గ్రామ సభకు నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరవుతారని తెలిపారు.ఇదే గ్రామంలో నూతన అంగనవాడి భవనానికి అయన శంకుస్థాపన చేస్తారని తెలిపారు.గ్రామ సభలకు స్థానిక గ్రామ ప్రజలు హాజరుకావాలని అయన కోరారు.

## జాలేను పరామర్శించిన తుళ్లూరి

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 21:** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి కి ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ లో కాలు పాక్చర్ అయి ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య మొండికుంట లోని వారి స్వగృహం కి వెళ్లి జాలే రామకృష్ణారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ,కొండాబత్తుల ఉపేందర్ ,కొప్పుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## పారిశుద్ధ్య పనులకై మాస్ లైన్ ధర్నా..

ఇల్లందు టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:



గ్రామాలలో పారిశుద్ధ్య పనులను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నాయిని రాజు మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలను జరపకుండా వాయిదా వేస్తూ వస్తున్నదని ఆరోపించారు. దీంతో గ్రామాలలో, పట్టణాలలో పారిశుద్ధ్య పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి అన్నారు. చెత్తాచెదారం పేరుకుపోయి గ్రామాలు, పట్టణాలు దుర్వాసన వెదజల్లుతున్నాయన్నారు. మరోవైపు వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు. గ్రామపంచాయతీలలో పనిచేసే మల్టీ వర్కర్లకు కనీసం జీతాలు కూడా ఇవ్వాలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. పంచాయతీలకు నిధులు లేక బ్లీచింగ్ పౌడర్లు కూడా చల్లే పరిస్థితి లేదన్నారు. తక్షణమే స్పెషల్ ఆఫీసర్లు స్పందించి పారిశుద్ధ్య పనులను వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర వెంకన్న, యాకూబ్ షావలి, ఆర్. బోస్, మల్లెల వెంకటేశ్వర్లు, గురునాథం, రంజాన్, అజ్మీర బిచ్చ తదితరులు ఉన్నారు.

## గుండాల పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ చంద్రభాను తనిఖీ

గుండాల ఆగస్టు 21 ప్రభాతవార్త :





ఇల్లందు డీఎస్పీ చంద్రభాను వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం గుండాల పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. స్టేషన్ సిబ్బంది కిట్‌బ్యాగులు, రికార్డులు, నేరాలకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేశారు. ప్రతి నేరాన్ని సమగ్రంగా దర్యాప్తు చేయాలని సూచించారు. సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచిస్తూ, వాగులు,వంకలు పొంగవచ్చని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ యల్. రవీందర్, ఎస్.ఐ సైదా రవూఫ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఇల్లందు అర్బన్, ఆగస్టు 22, ప్రభాతవార్త :




భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ బోర్డు ద్వారా వీరికి అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని ఇఫ్ట్ జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి, తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రావూరి ఉపేందర్ రావు పిలుపునిచ్చారు. గురువారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలను చర్చించేందుకు సెప్టెంబర్ 1న నిర్వహిస్తున్న భవన నిర్మాణ జనరల్ బాడికి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొర్ర రమేష్,ఊకె అబ్బయ్య,మూగల ప్రభాకర్,లింగయ్య,బాసాని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల, కుక్కల బెడద నుండి కాపాడండి

ఇల్లందు అర్బన్, ఆగష్టు 22, ప్రభాతవార్త:



విష జ్వరాలు ప్రబలకుండ ముందస్తు జాగ్రత్త లో భాగంగా దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, పట్టణంలో కోతులు కుక్కలు బెడద నివారించాలని డిమాండ్ చేస్తూ సీ పి ఐ ఎం ఎల్ ప్రజాపంథ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎదురుగా గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు షేక్ యాకూబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ,వారం రోజులపాటు రాష్ట్రమంతట వర్షాలు పడ్డాయని, ఇల్లెందులో కూడా తుఫాన్ వల్ల ఇల్లెందు పట్టణం తడిసి ముద్దయిందన్నారు. వెంటనే యుద్ధ పాతికపదిన మున్సిపల్ అధికారులు,24 వార్డులలో బ్లీచింగ్, పౌడర్ తోపాటు దోమల మందు ఫాగింగ్ చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.కోతులు, కుక్కలు ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నాయని సింగరేణి కాలనీలలో వార్డులలో కోతులు మనుషులనుపట్టికొరుకుతున్నాయని జిల్లా ఉన్నత అధికారులు మున్సిపాలిటీలకు జిల్లా నుండి స్పెషల్ టీంను పంపించి కోతులను కుక్కలను పట్టి ఇచ్చే కార్యక్రమం చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ మేనేజర్, అంకుశావళి గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అజ్మీరా బిచ్చ పార్టీ జిల్లా నాయకులు బుర్ర ఎంకన్న, బుర్ర రాఘవులు పార్టీ పట్టణ నాయకులు, కొత్తపల్లి రఘు ఎస్డి రంజాన్, వేముల గురునాథం ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, గుర్రం యాదగిరి చందర్ హమీద్, శ్యామ్ శ్రీను దల్ దళ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను పట్టించుకోకపోతే చర్యలు తప్పవు

**- జడ్జి చంద్రిక**

ఇల్లందు అర్బన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:

వయోవృద్ధులైన తల్లిదండ్రులను పిల్లలు పట్టించుకోకపోతే చర్యలు తప్పని జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి హెచ్చరించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ సందర్భంగా పట్టణంలోని గోవింద్ సెంటర్ వద్ద ఉన్న పెన్షనర్స్ భవన్ లో మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో గురువారం న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయవృద్ధులైన తల్లిదండ్రులను వారి కొడుకులు, కూతుర్లు సంరక్షించకపోవడంతో వారు నిరాధారణకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆస్తులు పంచుకుంటున్నారు తప్ప వారికి ప్రేమను, సంరక్షణను అందించలేకపోతున్నారని తెలిపారు. అయితే నిరాధారణకు గురైన వృద్ధులకు చట్టాలు రూపొందించబడ్డాయని అన్నారు. జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లకు దరఖాస్తు పెట్టుకున్నట్లయితే దర్యాప్తు చేసి అందుకు బాధ్యులపై చర్యలు తీసుకుంటారన్నారు. అంతేకాకుండా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థను, మండల న్యాయ సేవాధికార సంస్థను గాని ఆశ్రయిస్తే ఎటువంటి రుసుము లేకుండా న్యాయ సహాయం పొందవచ్చు అని తెలిపారు. సెక్షన్ 144 భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ ద్వారా మనోవర్తి పొందవచ్చు అని స్పష్టం చేశారు. ఈ సదస్సులో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంపెల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పెన్షనర్ల సంఘం నాయకులు స్వామిదాస్ తదితరులు ఉన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : మాస్ లైన్

- అపరిశుభ్రంగా ఏజెన్సీ గ్రామాలు
- పట్టించుకోని పాలక ప్రభుత్వాలు
- రోగాల బారిన పడుతున్న ఏజెన్సీ ప్రజలు

గుండాల ఆగస్టు 21 ప్రభాతవార్త :



సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపంథా) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం ఆ పార్టీ నాయకులు మండల అధికారి ఎంపీడీవోకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రాన్ని తీసుకున్న ఎంపీడీవో ప్రభుత్వానికి ఈ విషయాలు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ ప్రజా పందా డివిజన్ కార్యదర్శి ఈసంశంకర్ ,పార్టీ జిల్లా నాయకులు వాంకుడోత్ అజయ్, పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్యలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టి రెండవ సంవత్సరము దగ్గర పడుతున్న నేటికీ గ్రామపంచాయతీలకు, మున్సిపల్ కార్యాలయాలకు నిధులు అందజేయక గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు అపరిశుభ్రంగా మారిపోతున్నాయని కనీసం బ్లీచింగ్,శానిటేషన్, మురికి కాలువల శుభ్రం చేయుటకు కూడా నిధులు లేని దౌర్భాగ్య పరిస్థితుల్లో అధికారులు ఉన్నారని వారన్నారు. దోమల నివారణ చేపట్టలేని పరిస్థితిల్లో దోమలు విపరీతంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెరిగాయని దానితో పేద ప్రజలు విషజరాల బారిన పడి మగ్గుతున్నారని వారన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు, గ్రామపంచాయతీ నిధులతో సంబంధం లేకుండా నేరుగా ప్రతి నెల రెండవ తారీఖున చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాలు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించి గ్రామాల్లో మురికి కాలువలు శుభ్రం చేసి , బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, వీధి దీపాలు పెట్టించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) నాయకులు పూనెం లక్ష్మయ్య, కోడూరి జగన్, ఈసం సింగన్న,వూకె బాబు, పూనెం ప్రభాకర్, ఎట్టి సురేష్, వజ్జ ధర్మరాజు, పూనెం పాపయ్య, పూనెం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ సెక్రటరీ కలిసిన ఎమ్మెల్యే..



**ఇల్లందు, ఆగస్టు 21, ప్రభాతవార్త:** టేకులపల్లి మండలంలోని కొనుగోలు కేంద్రంలో వసతులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య మార్కెటింగ్ శాఖ అడిషనల్ సెక్రెటరీ జి. లక్ష్మిని గురువారం హైదరాబాదులోని బి ఆర్ కే భవన్ లో కలిసి విన్నవించారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఇతర నూతన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అంతకుముందు ఆమెకు పుష్పగుచ్చం అందించి, శాలువా కప్పి సన్మానించారు. ఎమ్మెల్యే తో పాటు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, కామేపల్లి మండలం కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు తదితరులు ఉన్నారు.

## పేటలో పోగొట్టుకున్న ఫోన్ రికవరీ



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):
మండల కేంద్రం అశ్వారావుపేటలో ఓ విద్యార్థి పోగొట్టుకున్న ఫోన్‌నుపోలీసులు రికవరీ చేయడం జరిగింది. పేట పోలీస్ స్టేషన్ పరిధిలోనివ్యవసాయ కళాశాలకు చెందిన ఐశ్వర్య అనే విద్యార్థిని పట్టణంలో ఫోన్‌నుపోగొట్టుకుంది. ఆ సెల్‌ఫోన్‌ను పోలీసులు సిఇఐఆర్ పోర్టల్ సహాయంతోగుర్తించి సదరు విద్యార్థినికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐఅఖిల మాట్లాడుతూ ఎవరైనా తమ ఫోను పోగొట్టుకున్నా లేదా చోరీకి గురైన వెంటనేసిఇఐఆర్ పోర్టల్ వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సకాలంలోఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న ఫోను తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగాఉంటాయని ఎస్సై తెలిపారు.

## నేడు రూ.3.54కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):



వనుల జాతర కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎమ్మెల్యేజారె ఆదినారాయణ నేడు అనగా శుక్రవారం పర్యటించి రూ.3,54,52,000ల నిధులతోఅభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఎన్ఆర్ఇజిఎస్, డిఎంఎఫ్‌టిలోభాగంగా సిసి రోడ్లు, కాటల్‌షెడ్లు, కాంపోస్ట్ వాల్, బోర వెల్స్,ప్లాంటేషన్, మాజిక్ సోక్ పిట్ వంటి పనులను ఎమ్మెల్యేప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా చంద్రుగొండలో రూ.47.50లక్షల వనులు,అన్నపురెడ్డిపల్లిలో రూ.1.14కోట్ల పనులు, ములకలపల్లిలో రూ.74.95లక్షలపనులు, దమ్మపేట మండలంలో రూ.61.38లక్షల రూపాయల పనులు, అశ్వారావుపేటమండలంలో రూ.56.18లక్షల మేర పనులను ప్రారంభించనున్నారని కావున అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని క్యాంప్‌కార్యాలయ ఇంచార్జి వట్టి వెంకట్రావు కోరారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఆన్ లైన్ లో కొనేముందు ఆలోచించండి



కామేపల్లి,ఆగష్టు 21 (ప్రభాత వార్త):
సైబర్ నేరాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని కామేపల్లి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ వి.వీరబాబు కోరారు.గురువారం కళాజాత ద్వారా ఖాతాదారులకు ఈ మేరకు అవగాహన కల్పించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలనేవి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చేసే నేరాలని అన్నారు. అట్టి వ్యక్తులు సంస్థలకు, ప్రభుత్వాలకు కూడా హాని కలిగిస్తారని తెలిపారు.అనుమతి లేకుండా కంప్యూ టర్ సిస్టం లోకి చొరబడటం, నకిలీ ఇమెయిల్ లేదా వెబ్సైట్ ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం వంటివి సైబర్ నేరాలు అంటారని తెలిపారు. ఈ మధ్యకాలంలో ఈ సైబర్ సంస్కృతి ద్వారా ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో ఈ సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతు న్నయని ముఖ్యంగా ఖాతా దారులు తమ పాస్వర్డ్ లను అపరిచిత వ్యక్తులకు తెలియజేయవద్దు అన్నారు.ఖాతా ఖాతాదారులు తనకు ఏదైనా మోసం జరిగినట్టు తెలిసినట్లయితే వెంటనే సంబంధిత బ్యాంకు మేనేజర్ కి తెలియజేయాలని సూచించా రు.అపరిచిత వ్యక్తుల నుంచి కాల్స్ గాని మెయిల్ గాని వచ్చినట్లయితే వాటికి స్పందించకూడదని, ప్రతి ఖాతాదారుడు లావాదేవీల కొరకు అపరిచిత వ్యక్తులను నమ్మరాదని స్వయంగా బ్యాంకుకు వచ్చి తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అజయ్ కుమార్. గుగులోతు కుమార్,ఆర్థిక అక్షరాస్యత కోఆర్డినేటర్, బ్యాంకు సిబ్బంది వెంటు, ఖాజా, వీరభద్రం, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



దమ్మపేట రూరల్ ఆగస్టు 21 (ప్రభాతవార్త) :
ఎమ్మెల్యే జారే ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకులు దొడ్డ భాస్కరరావు సిఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. దొండపాడు చెన్నారావు భార్య అనారోగ్యంతో హాస్పిటల్లో ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుంది ఆమెను పరామర్శించి కాంగ్రెస్ నాయకులు చెక్కును అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొడ్డ సత్యనారాయణ, బాల రామారావు, దొండపాటి రామారావు, శివ, వెంకటేశ్వరరావు, స్వర్ణ శ్రీనివాసరావు, మోరంపూడి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయం వద్ద ధర్నా



దమ్మపేట, ఆగస్టు 21 (ప్రభాతవార్త):
గ్రామ పంచాయతీలకు పారిశుద్యంకు నిధులు మంజూరుచేసి పనులు మెరుగు పరచాలనిడిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం వద్ద మాస్క్‌లైన్ ఆధ్వర్యంలోధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి మాస్క్‌లైన్ జిల్లా నాయకులుఅమర్లపూడి రాము మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు మంజూరుచేయకపోవడంతో గ్రామాలలో ఉన్న మురికి కాలువలు శుభ్రం చేసే స్థితిలో కూడాలేవని అన్నారు. దీనివలన గ్రామాలలో ఇంటర్నల్ రోడ్లు అధ్వానంగా ఉన్నాయనిఅన్నారు. మురికి కాలువలు శుభ్రం చేయక పోవడంతో దుర్వాసన వస్తోందని దీంతోదోమలు, ఈగలు విపరీతంగా పెరిగాయన్నారు. దోమల వల్ల విష జ్వరాలు సోకి ప్రజలుతీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ప్రభుత్వం వెంటనే నిధులుస్థానిక సంస్థల కు మంజూరు చేసి, ప్రజలను అనారోగ్యం నుంచి కాపాడాలనిడిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ క్లైన్ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ, ఏఐయుకేఎస్ మండలకార్యదర్శి వందూరి వీరబాబు, కాక రమేష్, కీసరి వెంకటేష్, పూజలసంజీవరావు, చావ ముత్యాలరావు, కారం నాగేష్, కాక రాజు, కొరస శ్రీను, సుమ,జగదీష్, ప్రసాద్, గంగాధర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలి



దమ్మపేట, ఆగస్టు 21 (ప్రభాతవార్త):
విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండాకృషిచేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణపేర్కొన్నారు. గురువారం మండలంలోని పెద్దగొల్లగూడెం గిరిజన బాలికల ఆశ్రమఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలగురించి అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను వసతి గృహాన్ని పరిశీలించివిద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభను పరిశీలించారు. అనంతరంవిద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తూ వారికి అందిస్తున్న భోజన నాణ్యతనుస్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలనిసూచించారు. భోజనంలో కొత్త మెనూ విధానం కచ్చితంగా పాటించాలని, నాణ్యమైనఆహారం అందించడంలో ఎలాంటి నిరక్ష్యం జరగకూడదని ఆదేశించారు.విద్యార్థులకు అసౌకర్యం కలిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామనిస్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.




## రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం



దమ్మపేట రూరల్ ఆగస్టు 21 (ప్రభాతవార్త
:రైతులకు సరిపడా యూరియా అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. గురువారం సిపిఎం పార్టీ కార్యాలయం సుందరయ్య భవనంలో మండల కమిటీ సమావేశం పిల్లి నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పుల్లయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకొని రైతులకు యూరియా సరఫరా చేయడంలో విఫలం చెందారని విమర్శించారు. రైతులకు నిబంధనలు పెట్టకుండా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సాగు చేసుకుంటున్నా రైతులందరికీ భూభారతి చట్టం ద్వారా పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పారిశుధ్య లోపించిందని భారీ వర్షాల వలన విష జ్వరాల ప్రబలుతున్నాయని గ్రామపంచాయతీలో చెత్తను తొలగించి జ్వరాల భారి నుంచి ప్రజలను కాపాడాలి అన్నారు. సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం వాటి జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్, మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు దొడ్డ లక్ష్మీ నారాయణ కమిటీ సభ్యులు రాములు, శోభన్, కొప్పుల శ్రీనివాసరావు ,మోరంపూడి కేశవరావు ,ఆబోతు చెన్నకేశవులు, కొలికి పోగు శ్రీనివాసరావు, కారం లెనిన్ ,మురహరి రఘు పాల్గొన్నారు.

## క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుంది ఎమ్మెల్యే జారె



దమ్మపేట రూరల్ ఆగస్టు 21 (ప్రభాతవార్త
:క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని గొల్లగూడెం క్రీడ మైదానంలో దమ్మపేట మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫర్ల జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఫోటోగ్రఫీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఫోటోగ్రాఫర్ల క్రికెట్ పోటీలు నిర్వహించటం చాలా సంతోషకరమని క్రీడల వల్ల క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం వంటివి కాకుండా గెలుపు ఓటములను సమానంగా తీసుకునే తత్వం ఏర్పడు తుందని అన్నారు. ఫోటోగ్రాఫర్లు వృత్తిపరంగానే కాక సమాజానికి అం దించే సేవలు ఎంతో విలువైనవని వారి ఐక్యతతో ఇలాంటి క్రీడా పోటీ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రికెట్ పోటీలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 16 జట్లు పోటీ పడుతున్నాయని సత్తుపల్లి సాయి ఎలక్ట్రానిక్స్ కిషోర్ క్రీడాకారులకు దుస్తులను అందించారని సంఘ అధ్యక్షులు నల్ల ప్రభాకర్ రావు తెలిపారు. కార్యక్రమంలో శ్రీరాముల ప్ర సాద్, మాజీ జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, అంకత ఉమా మహేశ్వ రరావు, సిద్ధిని రాముడు, జలగం శ్రీను, సభ్యులు పాల్గొన్నారు.

# నానో యూరియా తో అధిక లాభం

*కారేపల్లి ఆగష్టు 21 ప్రభాతవార్త :*



నానో యూరియాతో రైతులకు అధిక లాభాలు ఉన్నాయని సింగరేణి వ ం ం డ ల వ్యవసాయాధికారి బట్టు అశోక్‌కుమార్ అన్నారు. గురువారం కారేపల్లి సొసైటీ కార్యాయంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్న నిర్వహించారు. పంటలకు నానో యూరియా స్ప్రే చేయటం ద్వారా ఆకు ద్వారా మొక్కకు అందుతుందన్నారు. దీని వలన నత్రజని మొక్కలకు పుష్కలంగా అందుతుందన్నారు. యూరియా ద్వారా నత్రజని అందించే పక్రియ తో 50శాతం నత్రజని గాలిలో కలిసి వృధ్ధా అవుతుందన్నారు. నానోయూరియా స్ప్రేతో తక్కువ ఖర్చుతో అవుతుందన్నారు. నానో యూరియా లిక్విడ్ లో పురుగుమందు కలిపి స్ప్రే చేసుకోవచ్చన్నారు. యూరియా కొరత లేదని, 2రతులు యూరియాను అధికంగా నిల్వ చేసుకోవద్దాన్నారు. మండలంలో యూరియా సేల్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వర్షాలతో పంట చేలలో నిల్వ ఉన్న నీటిని తొలగించుకోవాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్నపంటల ప్రాధమిక సర్వే చేయటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవో ఎస్‌కె.మున్నీ, సొసైటీ కార్యదర్శి బల్లు హనుమంతరావు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఔదార్యం..

## .తాము చదువుకున్న పాఠశాలకు ఇన్వర్టర్ వితరణ



*కొణిజర్ల ఆగష్టు 21 ప్రభాత వార్త:*

తాము చదువుకున్న పాఠశాలను అపూర్వ జ్ఞాపకంగా భావించి, ఆత్మీయంగా కలుసుకొని ఒకరిని కొడతా ఆనందాన్ని పంచుకొవడంతో పాటు, గొప్ప ఔదార్యాన్ని చాటుకున్నారు.. మండల పరిధిలో పెద్దగోపతి గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గత 1989 నుండి 1993 వరకు ఆరు నుండి పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు, తాము చదివిన పాఠశాలను అపూర్వంగా భావించి విద్యార్థులందరూ ఆత్మీయంగా కలుసుకొని ఆప్యాయంగా గడిపారు. అనంతరం పాఠశాల అవసర నిమిత్తం 22000 వేలరూపాయలు విలువచేసే ఇన్వర్టరును పాఠశాలకు అందించే గొప్ప ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె మార్క్ మాట్లాడుతూ పిల్లల అభివృద్ధిని కాంక్షి ంచి పాఠశాల అభివృద్ధి కొరకు పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలు అందించి పాఠశాల కీర్తిని చాటడం గర్వకారణం అని అభినందనలు తెలిపారు. వారు అందించిన ఇన్వర్టర్ను సద్వినియోగం చేసుకుంటామని, భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారిని కోరినారు. ప్రస్తుతం పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు బాగా చదివి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలియజేస్తూ వారికి ప్రత్యేకంగా పాఠశాల తరఫున ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తరఫున విద్యార్థిని, విద్యార్థులు తరఫున, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తరఫున ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసినారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ రంజాన్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము చదివిన సదుపాయాలు కల్పించటమే కాకుండా వారితో పాటు చదువు న్న సహవిద్యార్థిని పి ప్రమీల ఇటీవలే అనారోగ్యానికి గురై ఆపరేషన్ చేయవలసి రాగా అట్టి ఖర్చులు మొత్తం తోటి విద్యార్థులే భరించటం జరిగడం అభినయం అని ఇలాంటి సేవా కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇదే పాఠశాలలో అరకొర వసతులతో చెట్ల కింద పాకలలో చదువుకున్నామని, మాకు సార్లు టీచర్లు కొడతారేమోనని మాకు చాలా భయం అయ్యేదని, మీకు వసతులు బాగా ఉన్నాయని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బాగా చదువు చెప్తున్నారని, గురువులను గౌరవించాలని వారు చెప్పినవి మాటలు వినాలని విద్యార్థులు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జవాన్ కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

## లక్ష రూపాయలు ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన మిత్ర బృందం



*కారేపల్లి ఆగస్టు: 21 ప్రభాతవార్త*

దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేసిన వీరజవాన్ బానోత్ అనిల్ నాయక్ కుటుంబానికి తనతో కలిసి చదువుకున్న 10వ తరగతి స్నేహితులు గురువారం అండగా నిలిచారు. అనిల్ కుటుంబ సభ్యులకు ఫిక్స్డ్ డిపాజిట్ చెక్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి చదువుకున్న మిత్రుడు అనిల్ మరణం ఎంతో కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భావనసి అరుణ్, డాక్టర్ భగత్ సింగ్, కుమారస్వామి, ఉమాదేవి, ప్రశాంత్, సందీప్, రాజేష్మిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి



*కారేపల్లి. ఆగష్టు 21 ప్రభాతవార్త*

జవాన్ అనిల్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని గిరిజన సంఘం నాయకులు అజ్మీర్ వీరన్న అన్నారు. భారత సైన్యంలోనే 23వ మరాఠాలైట్ ఇన్ఫెక్టర్ బెటాలియన్ సూర్య తండకు చెందిన జవాన్ భారత్ అనిల్ కుమార్ మృతి చెందగ దశదిన కార్యక్రమం గురువారం తన స్వగ్రామమైన సూర్య తండలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం నాయకుడు అజ్మీర వీరన్న పాల్గొని ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిల్ కుమార్ మృతిచెందరం చాలా బాధాకరమని పేర్కొన్నారు గిరిజన జాతిలో పుట్టి సైనికుడిగా సేవలు అందించడానికి ఒక దృఢ సంకల్పంతో ఆర్మీలో చేరి తన ప్రాణాలను చిన్న వయసులోనే దేశం కోసం వదులుకున్నాడని అన్నారు. కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తన భార్య రేణుకను రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ముఖ్యమంత్రి కూడా రాకపోవడం గిరిజన జాతికి అవమానమని పేర్కొన్నారు ఇప్పటికైనా ఆ కుటుంబాన్ని సందర్శించి ఆత్మ ధైర్యాన్ని ఇచ్చే విధంగా ప్రభుత్వం తరఫున అధికారులు ప్రజాప్రతినిధులు హాజరుకావాలని పేర్కొన్నారు. వస్తావంగా డ్యూటీలో ఉన్న సైనికుడు చనిపోతే రాష్ట్ర ప్రభుత్వం తో పాటు అధికారులు హాజరుకావాలని కానీ ఈ ప్రభుత్వం గిరిజనుల పట్ల వివక్ష చూపుతోందని తెలిపారు.

# నేడు మండలం లో పర్యటించనున్న ఎమ్మెల్యే

*కారేపల్లి: ఆగష్టు 21 ప్రభాతవార్త*

వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ శుక్రవారం సింగరేణి మండలంలో పర్యటిస్తారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని గాదెపాడులో ఎస్ టి ఎస్ డి ఎఫ్ 20 లక్షల అంచనా నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, అందరూ హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్ర ప్రకాష్ కోరారు.

# సుజాత పై అసత్య ఆరోపణలు మానుకోండి

*వైరా ఆగష్టు 21 ప్రభాతవార్త*

ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ఆర్యవైశ్యుల ఎదుగుదల ధ్యేయంగా పని చేస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత పై అసత్య ఆరోపణలు చేస్తూ ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం సరైనది కాదు పద్ధతి మార్చుకోవాలని ఆర్యవైశ్య సంఘం మరియు కాల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు మిట్టపల్లి నాగి, గ్రాంధి ప్రవిణ్ అన్నారు ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు డబిడ్డను చైర్మన్ చేస్తే అభినందించాల్సింది పోయి నిధులు తేవడం లేదంటూ నిందలు వేయడం కరెక్ట్ కాదన్నారు . ఆర్యవైశ్యుల ఆడబిడ్డపై నోరు జారితే ఆర్యవైశ్యులే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో. మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి రాఘవరావు, గ్రంధి ప్రవీణ్ కుమార్, మిట్టపల్లి శ్రీనివాసరావు, తాటికొండ రాము, మైలవరపు శ్రీనివాసరావు, రాయల నాగేశ్వరరావు, కొణతం రాజారావు పాల్గొన్నారు




# విజయ"లో ఘనంగా ఒరియెంటేషన్ డే...

*.కొణిజర్ల ఆగష్టు 21 ప్రభాత వార్త:*

మండల పరిధిలో స్థానిక విజయ ఇంజనీరింగ్ కాలేజీలో కొత్తగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలికే ఉద్దేశంతో ఒరియెంటేషన్ డే కార్యక్రమాన్ని కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి చిన్నయ్య అధ్యక్షత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాలేజ్ గురించిన సమాచారం, విద్యా విధానాలు, నైతిక విలువలు, భవిష్యత్ అవకాశాలు మొదలైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా పలువురు ప్రసంగించడంతో పాటు సీనియర్ విద్యార్థులు, అధ్యాపకులు వారి వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విజయ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ మాట్లాడుతూ విజయ కాలేజీ దశాబ్దాలుగా ఉన్నతమైన విద్యను, విలువలతో కూడిన మార్గదర్శకతను అందిస్తోందని. విద్యార్థుల ఉన్నత భవిష్యత్ కోసం అవసరమైన అన్ని వనరులను, మద్దతును ఉత్తమ మార్గదర్శకత్వం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. అనంతరంకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి చిన్నయ్య మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాలను తెలుసుకుంటూ, నిర్దేశించుకొని నిబద్ధతతో ముందుకు సాగాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్ పర్సన్ పారుపల్లి విజయలక్షి మ్మ, ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్ డాక్టర్ డి. శ్రీనివాసరావు, ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా పలు విభాగాల అధిపతులు, విద్యార్డులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలని వినతి



*కారేపల్లి ఆగష్టు 21 ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తక్షణమే సమస్య పరిష్కరించాలని న్యూ డెమోక్రసీ మాస్ లైన్ నేత గుగులోతు తేజ నాయక్‌అన్నారు. సింగరేణి మండలం గ్రామాల్లో పారిశుద్ధ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్ సింగరేణి మండల కమిటీ. ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సూపరెంటెంట్ కు వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా తేజా నాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలు మరియు మునిసిపాలిటీ సంబంధించిన ప్రభుత్వ స్థానిక సంస్థల నిధులు మంజూరు చేసి గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉండి మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం వలన దోమలుఈగలు స్వైర విహారం చేస్తున్నాయని మురికి నీరుతో దుర్వాసన విపరీతంగా పెరిగి అనారోగ్యాలకు ప్రజలు గురవుతున్నారు. ఎంపీడీవో తక్షణమే చర్యలు తీసుకొని నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో. అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షుడు. పులకని సత్తిరెడ్డి. రైతు సంఘం నాయకులు. వడ్డే వెంకటేశ్వర్లు. రావుల నాగేశ్వరావు. ధరావత్ సక్రు నాయక్.కోయిల శ్రీనివాసరావు (డ్రైవర్) తదితరులు పాల్గొనడం జరిగింది

# వినాయక చవితి కమిటీల నిర్వాహకులు అనుమతులు తప్పనిసరి

*కారేపల్లి ఆగష్టు 21 ప్రభాతవార్త:*

వినాయక చవితి సందర్భంగా గ్రామాలలో నిర్వహించే వినాయకుడి ఉత్సవాల కమిటీ తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వివిధ శాఖల అనుమతులతోనే ఎస్సై బైరు గోపి అన్నారు. కారేపల్లి పోలీస్ స్టేషన్లో గురువారం ఎస్సై మాట్లాడుతూ వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేసుకునే వారు ముందుగా పోలీస్ పర్మిషన్ తీసుకోవాలన్నారు . విగ్రహం పెట్టే వద్ద స్థలదాత అంగీకార పత్రము, విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రములు పోలీస్ శాఖ కు తప్పనిసరిగా అందించాలన్నారు. అలా అందించని పక్షంలో విగ్రహాలు పెట్టుకోవడానికి అనుమతించడం జరగదన్నారు. ప్రధానంగాడీజే సౌండ్ అనుమతులు నిరాకరించబడినవని, శృతిమించి ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవ న్నారు. అదే విధంగా వినాయక మండపాల వద్ద అల్లరి చేష్టలు చేయవద్దని, అలా చేసిన ఎవరినైనా ఉపేక్షి ంచబోమన్నారు. మండల ప్రజలందరూ ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని, పోలీసులకు సహకరించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై బైరు గోపి కోరారు.

## పిల్లల కోసం ప్రత్యేక ఆధార్ డ్రైవ్

*పెనుబల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :*

పిల్లల కొత్త ఆధార్ తో పాటు అప్డేట్ కోసం ప్రత్యేక డ్రైవ్ ను ఏర్పాటు చేశారు. పెనుబల్లి మండల కేంద్రంలో మండల విద్య శాఖ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పిల్లల కోసం ప్రత్యేకంగా ఆధార్ నమోదు ఆధార్ అప్డేట్ సెంటర్ ను గురువారం ప్రారంభించారు. మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు తమ పిల్లల ఆధార్ నమోదు చేసుకోవాలని ఈ సేవను ప్రతి ఒక్కరు సధ్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ సత్యనారాయణ కోరారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

*పెనుబల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :*

సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గురువారం పెనుబల్లి గ్రామానికి చెందిన బుర్రి శ్రీను నాన్సీ నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన జీనుగు ప్రేమానందం ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ప్రేమానందం నివాస గృహంలో సండ్ర పరామర్శించారు. సండ్ర వెంట మాజీ ఎంపీటీసీ పెనుబల్లి మండల బి.ఆర్.ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు, జిల్లెల్ల వెంకటేశ్వర్లు, మద్దెల పుల్లయ్య, మాజీ సర్పంచ్ తావు, మాజీ వైస్ సర్పంచ్ పాలెం



నాగేశ్వరరావు, మద్దెల జ్యోషి, వేము పాపయ్య, గౌస్, బెజవాడ కోటి స్వామి, మద్దెల వేణు పాల్, ఉబ్బన కోటి, మద్దెల మధు, వేల్పుల సుజన్ రావు, వాడపల్లి బాలస్వామి, రాగి అభిషేక్, పంతంగి రాజు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బట్రాజులకు ప్రాధాన్యత కల్పించాలి

*తల్లాడ, ఆగస్టు 21, ప్రభాతవార్త :*



50 సంవత్సరాలుగా బట్రాజులు కాంగ్రెస్ పార్టీకి అండదండగా ఉంటున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బట్రాజులకు ప్రాధాన్యత కల్పించాలని బట్రాజుల సంఘం జిల్లా బాధ్యులు డిఆర్‌కె. రాజు కోరారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బట్రాజులు బిసి వర్గానికి చెందిన వారే కావున కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలవడం కోసం అధిక ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే, ఎంపి ఎన్నికల్లో బట్రాజులు కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు ఇచ్చి అభ్యర్థుల గెలుపులో కృషిచేశారని, ఈ సందర్భంగా వాటిని దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విద్యారంగంలో బట్రాజులు విద్యావంతులుగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రకటనలో సంతకాలు చేసిన వారిలో మందపాటి వెంకట రాజు, దూపాటి భద్రరాజు, బాహటం కృష్ణంరాజు, దూపాటి శ్రీనివానరాజు, సరికొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామతులశమ్మ మరణంతో తల్లాడలో విషాదం

*తల్లాడ, ఆగస్టు 21, ప్రభాతవార్త :*



అనారోగ్య కారణాలతో తల్లాడ మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి సతీమణి అయిన మాజీ ఎంపిటిసి రామతులశమ్మ (55) మరణంతో తల్లాడ, నారాయణపురం గ్రామాలలో విషాదం అలుముకుంది. తాజాగా మాజీ ఎంపిటిసి గా గెలిచి గ్రామాభివృద్ధిలో కీలకంగా పనిచేశారు. గత కొంత కాలం నుండి ఆమె అనారోగ్యంతో హైద్రాబాద్‌లోని ఓ కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆమె ముగ్గులు వేయడంలో దిట్ట. సంక్రాంతి పండుగల సమయంలో ముగ్గుల పోటీలు తల్లాడతో పరిసర ప్రాంతాలతో పాటు ఒకటి రెండు సార్లు జిల్లా కేంద్రంలో కూడా ముగ్గుల పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతి సాధించిన విషయాన్ని మహిళలు గుర్తు చేసుకుంటున్నారు. తులశమ్మకు భర్త, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భర్త కృష్ణారెడ్డి తన భార్య లేని లోటును జీర్ణించుకోలేక పోతున్నారు. ఆమె లేని జీవితం తనకు అవసరమా అని మిత్రుల ముందు రోధించిన తీరు పలువురిని కలిచివేసింది.

## ఐటీడీఏ పిఓ, సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*కల్లూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:*







కల్లూరు లోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలను గురువారం ఐటిడిఏ పిఓ రాహుల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినిలు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారు చదువుతోపాటు ఆరోగ్య పరిరక్షణ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. గురువారం కల్లూరు డివిజన్లోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో పాటు కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాలలోని వంటశాల కూరగాయలు భద్రపరిచే గది, వస్తు సామాగ్రి భద్రపరిచే గది విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించి విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నది లేనిది విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల యొక్క చరిత్ర రాష్ట్ర స్థాయిలో తెలిసిపోయిందని విద్యార్థులకు నాసిరకం ఆహారం అందించడం వలన ఆసుపత్రిపాలయ్యారని ప్రతిరోజు ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయని ఇటువంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని మెనూ ప్రకారం పిల్లలకు సమయానుకూలంగా వేడిగా ఉన్నప్పుడే ఆహారం అందించాలని అన్నారు. వంట చేసే సిబ్బంది తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఆహారం ముందుగా సంబంధిత సిబ్బంది తిన్న తర్వాతనే విద్యార్థినిలకు వడ్డించాలని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావున పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రత వహించాలని విషపూరిత క్రిమి కీటకాలు రాకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసును సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు .అదేవిధంగా మళ్ళీ ఫిర్యాదులు వస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పనకు 10 లక్షలు మంజూరు చేశారు. అదేవిధంగా రాబోయే విద్యా సంవత్సరానికి గాను పాఠశాల భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తల్లిదండ్రుల లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా క్రీడా సామాగ్రిని మంజూరు చేశారు. విద్యార్థుల వద్ద నుంచి రహస్యంగా ఫిర్యాదులను చిట్టీల ద్వారా స్వీకరించారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు సిబ్బంది వారితో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్వో సైదులు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్, తహశీల్దార్ పులి సాంబశివుడు, వైద్యులు నవ్య కాంత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.




## 25,26, తేదీల్లో ఏఐయుకేఎస్ రాష్ట్ర మహాసభలు...

### - పోస్టర్ ఆవిష్కరణ చేసిన నేతలు..

*సత్తుపల్లి ఆగస్టు 21 ప్రభాతవార్త :*




ఈనెల 25 26 తేదీల్లో జిల్లా కేంద్రం మైన మహబూబ్నగర్లో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే (ఏఐయుకేఎస్ )తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను వి జయవంతం చేయాలని స్థానిక నీలం రామచంద్రయ్య భవన్లో గురువారం పోస్టర్లు ఆవిష్కరణ జరిగినది. ఈ సందర్భంగా ఏఐయుకేఎస్ కల్లూరు డివిజన్ కార్యదర్శి బీరెల్లి లాజరు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ప్రకటించినా రు కానీ దాల్వ పంటకే ఇప్పటివరకు బోనస్ వేయలేదు వెంటనే రైతు ఖాతాలో వేయాలని రుణమాఫీ రెండు లక్షలు రైతు బంధు పథకాలను అమలు చేయాలని ఖరీఫ్ పంటకు రైతులకు అవసరమైన యూరియా ఎరువులు పురుగుమందులు సబ్సిడీపై అందించాలని కోరారు . బ్లాక్ మార్కెట్ లో విక్రయిస్తున్న నకిలీ మందులను విక్రయించే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. పంటలు గిట్టుబాటు ధరలపై స్వామినాథన్ సిఫారసులపై ఎమ్మెస్ పిడి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై నిరంతరం రైతు సంఘం పోరాటం చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ కల్లూరు డివిజన్ అధ్యక్షులు ఓగ్గ నాగిరెడ్డి తాటి రాజు కందిమల్ల నాగ ప్రసాద్ బొజ్జ విశ్వనాథం నడికుదురు భాస్కర్ ఆదాం దుంప రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త గ్రూపులు ఏర్పాటుపై అవగాహన

*కల్లూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:*



కల్లూరు లోని స్త్రీ శక్తి భవనంలో గురువారం వివోఏలకు నూతన గ్రూపుల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం ఏపిఎం అశోక రాణి ఆధ్వర్యంలో జరిగింది. వృద్ధులు, వికలాంగులు, కిశోర బాలికలు, బయట ఉన్న వారికి గ్రూపులు, నడవని గ్రూపుల వారికి నూతన స్వయం సహాయక సంఘాలు గ్రూపులుగా ఏర్పాటు చేసేందుకు అవగాహన కార్యక్రమం జరిగింది. అదేవిధంగా చదువుకు దూరంగా ఉన్న వారు, చదువుకునేందుకు దూర విద్యలో 10 ఇంటర్ డిగ్రీలో విద్యను అభ్యసించేందుకు అవకాశాలు ఉన్నట్లు వారిని ప్రోత్సహించాలని కోరారు .అదేవిధంగా బ్యాంకు లింకేజీలు లక్ష్యాన్ని సాధించాలని కోరారు .ఈ కార్యక్రమంలో సీసీలు, వి ఓ ఏ లు పాల్గొన్నారు.

## ఇద్దరిపై కేసు నమోదు

**తల్లాడ, ఆగస్టు 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్లవరం గ్రామ పంచాయితీ పరిధిలోన పంచాయితీకి సంబంధించిన వాటర్ పైప్‌లైన్‌లు ధ్వంసం చేసిన సంఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్.వెంకటకృష్ణ తెలిపారు. పైప్‌లైన్‌ను ధ్వంసం చేయడంతో నీటి సరఫరాకు అంతరాయం కలిగిందని, కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు డి. నరసింహారావు, డి. ఉపేందర్‌రావులపై పోలీస్‌లు కేసు నమోదు చేశారు.

# విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి

నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి

*నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త*

:డిగ్రీ ప్రథమ సంవత్సరం నుంచే విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఏకెఎస్, ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ వారు విద్యార్థులకు పోటీ పరీక్షల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ అవగాహన సదస్సులో ఏకెఎస్ ఐఏఎస్ అకాడమీకి చెందిన వంశీకృష్ణ మాట్లాడుతూ డిగ్రీ చదువుతుండగానే భవిష్యత్తులో చేసే ఉద్యోగం గురించి విద్యార్థులు ఆలోచించాలని ఆయన చెప్పారు. కోవిడ్ అనంతరం ప్రైవేటు సంస్థలలో అనేక మందిని



ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగం లక్ష్యంగా పెట్టుకొని క్రమశిక్షణతో చదివితే ఉద్యోగం సాధించడం విద్యార్థులకు సులభతరం అవుతుందన్నారు. విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షల పట్ల ఆయన అవగాహన కల్పించారు. ఇదే అకాడమీకి చెందిన నాగార్జున మాట్లాడుతూ తమ అకాడమీకి చెందిన టెలిగ్రామ్ యాప్, యూట్యూబ్ ఛానల్, ఇనిష్టగ్రామ్ ద్వారా వివిధ రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్, జాతీయ, అంతర్జాతీయ అంశాలకు సంబంధించిన సమాచారం పొందవచ్చన్నారు. అదే విధంగా వారి అధికారిక యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఎన్సీఈఆర్టీ పుస్తకాలు, తెలంగాణ గ్రూప్ 1,2,3,4 సర్వీసులకు సంబంధించిన మెటీరియల్ ను ఉచితంగా పొందవచ్చన్నారు. కళాశాల విద్యార్థులకు పోటీ పరీక్షలపరంగా ఎలాంటి సహకారం అయినా తమ అకాడమీ నుంచి అందచేస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు పోటీ పరీక్షల కోసం సంప్రదించవచ్చున్నారు. అనంతరం, విద్యార్థులకు వారి అకాడమీ కరపత్రాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన సిలబస్ ను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ జి. శ్రీనివాస్ కుమార్, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వెంకటేశ్వర రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ఎన్.శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బార్లను తలపిస్తున్న బెల్టు షాపులు...

**.. రాత్రి ఏ సమయమైనా తలుపు తట్టితే చాలు మద్యం ప్రత్యక్షం.!.. అధిక ధరలతో మద్యం ప్రియుల జేబులు గుల్ల... బచ్చోడు గ్రామంలో వైన్స్ షాపును ఏర్పాటు చేయాలి.!**

*తిరుమలాయపాలెం, ఆగస్టు 21(ప్రభాత వార్త)*

కొన్ని ప్రాంతాల్లో బెల్టు షాపులు బార్లను తలపిస్తున్నాయి. ఏ బెల్టు షాపులో చూసిన మద్యం విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. మద్యం ప్రియులకు క్వార్టర్, హాఫ్, ఫుల్ బాటిళ్లపై అదనపు ధరలు వసూలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్టు షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధి పాలవుతున్నాయి. తిరుమలాయపాలెం మండలంలోని అధికారిక వైన్ షాప్‌లకు నిత్యం వచ్చే మద్యం ప్రియులకు ఎంఆర్పీ ధరకు అమ్మకాలు చేస్తున్నారు. కానీ సిండికేట్ కారణంతో విచ్చలవిడిగా పెరుగుతున్న బెల్టు షాపు నిర్వాహకులు క్వార్టర్ పై రూ.30, హాఫ్ పై రూ. 60 ఫుల్ పై రూ. 120 బీర్ పై రూ.50 అదనంగా వసూలు చేస్తున్నారు. వైన్స్ షాపుల్లో ఉండే ప్రతి ఒక బ్రాండ్ మద్యం బెల్టు షాపుల్లో ఉండటం గమనార్హం. ప్రతి ఒక్క గ్రామంలో వీధి వీధికి బెల్టు షాపులు పెట్టడంలో ఆంతర్యమేంటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒక్క మాటలో చెప్పాలంటే సంబంధిత ఎక్సైజ్ అధికారులు పరోక్షంగా బెల్టు షాపుల నిర్వాహకులను పెంచి పోషించినట్లుందని




స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు... బచ్చోడు,కాకరవాయి గ్రామాల్లో వైన్స్ షాపులను ఏర్పాటు చేయాలి.!తిరుమలాయపాలెం మండలంలోనీ పలు గ్రామాలలో బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. సాధారణంగా రాత్రి 10 దాటితే ఏ గ్రామంలోనైనా మద్యం దొరకదు. కానీ మండల పరిధిలోనే ప్రధాన కూడలిఖి లుగా ఉన్న బచ్చోడు, కాకరవాయి గ్రామాలలో ఏ మధ్యరాత్రి అయిన బెల్టు షాప్ తలుపు తట్టితే చాలు ఏటీఎం లాగా కావలసిన



మద్యం ప్రత్యక్షం అవుతుంది. బార్లను తలపించేలా రాత్రి సమయంలో ఇష్టం వచ్చిన రేట్లకు మద్యం అమ్ముతూ.. అక్రమ మార్గంలో లక్షల్లో వ్యాపారాలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. రాత్రి సమయం కావడంతో ధర ఎంతైనా పర్వాలేదు అన్నట్లు మద్యం ప్రియుల వ్యవహారం కూడా ఉంది. ఎలాగో



లైసెన్స కాలపరిమితి గడువు కూడా ముగుస్తుండటంతో ఈసారి తిరుమలయపాలెం మండలంకు మంజూరయ్యే వైన్స్ షాపులను ప్రధాన కూడలిఖిలుగా ఉన్న బచ్చోడు, కాకరవాయి గ్రామాలలోని రెండు వైన్స్ షాపులను ఏర్పాటు చేసి బెల్టు షాపులను నియంత్రించాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. పేరుకు కిరాణా షాపులని పెట్టి బెల్టు షాపులు నిర్వర్తిస్తూ లక్షల వ్యాపారాలు చేసి పేద ప్రజలను అధిక రేట్లతో దోచుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ గ్రామాలలో వైన్స్ షాపులను ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుందని వారు తెలుపుతున్నారు. ఏది ఏమైనా గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపుల నిర్వాకంతో ప్రధానంగా యువత పెడ దారిలో పయనిస్తోంది. ఎంతో విలువైన తమ భవిష్యత్తును అబాసుపాలు చేసుకుంటున్నారు. గ్రామాల్లో మధ్య రాత్రి మద్యం అమ్మకాలు చేయడం వలన యువత మత్తులో ఏం చేస్తుందో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొందని తెలుపుతున్నారు... సెలవు దినాల్లో జోరుగా మద్యం విక్రయాలు...స్వతంత్ర, గణతంత్ర, గాంధీ జయంతి తదితర సెలవు రోజుల్లో కూడా బెల్టు షాపుల నిర్వాహకులు సెలవు దినాల్లో ఎలాంటి భక్తి, భయం లేకుండా మద్యం విక్రయాలను సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.








## ఎంపీడీవో యం.యర్రయ్య ను సన్మానించిన మాజీ మండల సర్పంచ్ ల సంఘం నేతలు

*నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :*



ఇటీవల ఉత్తమ ఎంపీడీవో అవార్డు పొందిన నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్యను గురువారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు స్థానిక మాజీ మండల సర్పంచ్ ల సంఘం ప్రతినిధి బృందం కలిసి శాలువా కప్పి పూలబొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో విశిష్ట సేవలను అందించిన ఎంపీడీవో యం.యర్రయ్య కు ఉత్తమ ఎంపీడీవో అవార్డు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందజేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు గండు సతీష్, మాజీ కార్యదర్శి భూక్య సుధాకర్ ,మంగాపురంతండా గ్రామ పంచాయితీ మాజీ ఉప సర్పంచ్ ధర్మ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి అండగా ఉండాలి.! మంత్రి పొంగులేటి

*. తిరుమలాయపాలెం, ఆగస్టు 21(ప్రభాత వార్త*

)పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ..సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు ప్రజా ప్రభుత్వంలో 39 కోట్లతో పలు రోడ్లు మంజూరు చేశామని, నేడు 12 కోట్ల రూపాయలతో కల్వర్ట్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. పాలేరు మరిపెడ రోడ్డుకు 16 కోట్లు, సైడ్ డ్రైయిన్లు కోటి 30 లక్షల, జడ్పిహెచ్ఎస్ హాస్టల్ భవన నిర్మాణానికి రెండు కోట్ల 70 లక్షల రూపాయలు, దమ్మాయిగూడెం నుంచి కాకరవాయి రోడ్డు 2.5 కోట్ల వంటి పలు అభివృద్ధి పనులు మంజూరు చేశామని తెలిపారు. భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ మద్దతు ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. 12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నేడు సుబ్లేడు గ్రామం లో మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు.!!!వర్షాలు కూడా కొంత తగ్గు ముఖం పట్టినందున అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండలంలో!!!92, సైకిళ్లను విద్యార్థినులకు మంత్రి పొంగులేటి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, డిసిసిబి డైరక్టర్ బొర్రా రాజశేఖర్, తహాశీల్దార్లు విల్సన్, వెంకటేశ్వర్లు, ఎంపిడివో లు సిలార్ సాహెబ్, ఎర్రయ్య,!!!మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, నిర్మల, జిసిడీఓ తులసి ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,డిసిసిబి అధ్యక్షులు నరేష్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ,మాజీ జెడ్పిటిసి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం. శ్రీను, మాజీ ఎంపీపీలు కొప్పుల. అశోక్, బోడ. మంగీలాల్ నాయక్, సుబ్లేడు గ్రామం మాజీ ఉపసర్పంచ్ బత్తుల. వెంకటనారయణ, మండల నాయకులు ఉన్నం. రాజశేఖర్, కాంగ్రెస్ యువజన నాయకులు గుగులోతు. సురేష్, కుక్కల తండా రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ వీరన్న, మెట్టు. అనిల్!!ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ ఇన్‌ఫ్రా అభివృద్ధికి కృషి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** రూ.497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో విద్యాశాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృతంగా పర్యటించారు. బోదులబండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పిఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విద్యార్థినులకు సైకిళ్ళు పంపిణీ చేసారు. ఆ తర్వాత, 25 మంది లబ్ధిదారులకు కల్యాణలక్షి ్మ చెక్కులను ఆయన పంపిణీ చేసారు. గువ్వలగూడెంలో పిఆర్ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేసారు. అలాగే, నేలకొండపల్లి గ్రామంలో నూతన పశువైద్యశాల భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసారు. బుద్ధారం, అప్పలనరసింహపురం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసారు. అంతకు ముందు బోదులబండ గ్రామంలో జరిగిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సైకిళ్ల పంపిణీతో ఆడపిల్లల డ్రాప్ ఔట్ తగ్గాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. గత సంవత్సరం పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ద్వారా సైకిల్స్ పంపిణీ చేశామని, ప్రస్తుత సంవత్సరం కొత్తగా 8వ తరగతి వచ్చిన బాలికలకు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. నేలకొండపల్లి మండలంలో 81 సైకిళ్లను విద్యార్థినులకు అందిస్తున్నామని ఆయన చెప్పారు. పేదల పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే లక్ష ్యంతో గత ప్రభుత్వం విస్మరించిన విద్యా శాఖకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యధికంగా ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. పేద విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ ఔట్ లేకుండా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి, వారి ఆశలు నెరవేర్చేలా పిల్లలు బాగా చదువుకోవాలని, ఉజ్వల భవిష్యత్తు విద్యార్థులకు ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆడపిల్లలు పాఠశాలలు దూరంగా ఉండటం వల్ల చదువు మానకూడదు అనే మంచి ఉద్దేశంతో పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత తరగతులు చదివే బాలికలకు సైకిళ్ళు పంపిణీ చేస్తున్నారని ఆయన అన్నారు. సైకిళ్ళు ను విద్యార్థినులు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపిడివో యం.యర్రయ్య, మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మావిడి వెంకన్న, జెరిపోతుల సత్యనారాయణ, మేళ్లచెరువు నాగేశ్వరరావు, బచ్చల కూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, కడియాల శ్రీనివాసరావు, రావెళ్ళ కృష్ణారావు, గుండా బ్రహ్మం, వాసంశెట్టి వెంకటేష్, కడియాల నరేష్, వేగినాటి లక్షీ ్మ నరసయ్య, కొమ్మూరి నరేష్, అనంతు కాశయ్య, మీసా ముత్తయ్య, మీసా నాగేశ్వరరావు, కట్టెకోల నాగేశ్వరావు, ఆరెకట్ల గురవయ్య , గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మేకల పెంపకం, మేకపాలు ఉత్పత్తుల ప్రాసెసింగ్ శిక్షణ





## - ఇప్పటికే కొత్తగూడెంలో మేకపాల విక్రయ కేంద్రం ఏర్పాటు

**కొత్తగూడెం, ఆగస్టు 21 - ప్రభాతవార్త:** గిరిజనులు విస్తృతంగా నిర్వహిస్తున్న మేకల పెంపకాన్ని మరింత బలోపేతం చేయడానికి, అలాగే మేకపాలు మరియు వాటి ఉత్పత్తుల తయారీ విధానాలను నేర్చుకొని జిల్లాలో అమలు చేయుటకు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో, జిల్లా నుండి ముగ్గురు పశువైద్యాధికారులు 2025 ఆగస్టు 18 నుండి 22 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మధురలోని సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ గోట్స్ మక్దూమ్‌లో ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు.ఈ శిక్షణలో భాగంగా వారు మేకల పెంపకంలో ఆధునిక సాంకేతిక పద్ధతులుమేకలలో అధిక పాల ఉత్పత్తి పెంపొందించడానికి అనుసరించాల్సిన విధానాలుమేకల జాతి మెరుగుదలకు కృత్రిమ గర్భధారణ సాంకేతికపశుగ్రాసాల వినియోగం, దాణా మిశ్రమాల తయారీమేకపాలు మరియు మేకపాలు ఉత్పత్తుల ప్రాసెసింగ్ పద్ధతులువంటి అంశాలలో శిక్షణ పొందుతున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడవి ప్రాంతం ఎక్కువగా ఉండడం వలన మేకల పెంపకానికి అత్యంత అనుకూలమైన పరిస్థితులు లభ్యమవుతాయని పేర్కొన్నారు. దీని ద్వారా గిరిజనులు స్థిరమైన జీవనోపాధి సాధించేందుకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా “ఆకాంక్షిత జిల్లా“గా కేంద్ర ప్రభుత్వం వారు నీతి ఆయోగ్ ద్వారా గుర్తించిన నేపథ్యంలో, ఈ శిక్షణ



గిరిజనుల ఆర్థికాభివృద్ధికి మరింత తోడ్పడు తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సహజ వనరులు, అడవి ప్రాంతాలు అధికంగా ఉండే ఈ జిల్లాలో మేకల పెంపకం ద్వారా గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడ తాయని కూడా పేర్కొన్నారు.ఇప్పటికే జిల్లాలో మేకపాలపై అవగాహన కోసం కొత్తగూడెంలోని ఫుడ్ కోర్టులో మేకపాల విక్రయ కేంద్రం ఏర్పాటు చేసిన సంగతి ఈ సందర్భంగా గుర్తు చేశారు.



# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి**

**- కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, ఆగస్టు 21 - ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్ గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు., ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రాధా మోహన్, డ్యూటీ డాక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలకు అన్ని విధాలుగా అండగా నిలబడి వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్

**పాల్వంచ టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:**



పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లిలోని సాయిబాబా గుడి పక్కన ఉన్న చిన్న శిశు మందిర్ స్కూల్‌లో చిన్న ఏజ్‌లో ఉన్న చదువుకునే చిన్నారులు వర్షం వచ్చినప్పుడు వారు ఉండే రూములు రేకులు పగిలిపోయి ధారాపాతంగా వర్షం కురిసి చిన్నారులు అందరూ తడిసిపోయి బుక్స్ తడిసిపోయి చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆ విషయం వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ దృష్టికి తీసుకొని వచ్చారు. శిశు మందిర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు తోట జ్యోతి ప్రస్తుతమునకు, మంచి దళసరి కార్బన్ తీసుకొచ్చి ఇస్తాను మీరు ఆ కురిసే రేకుల మీద కప్పించండి. వచ్చే సంవత్సరం రేకులు కొత్తవి వాటి మీద ఏపిద్దాము అని తెలియజేశారు. రూ. 8 వేలు విలువ చేసే ఈ టార్పల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ , ఆర్యవైశ్య మహిళ ఉపాధ్యక్షురాలు చలవాది రాజ్యలక్ష్మీ, దోగ్పర్తి సాయిలికిత్, సాయి, పాల్గొన్నారు.

# సివికే చిరస్మరణీయులు

**-ఎంతో మందికి ఆదర్శవంతమైన నాయకులు**
**-ఎంఎల్ఏ వెంకట్రావు**

**చర్ల,ఆగష్టు 21,( ప్రభాతవార్త) :**
ప్రముఖ కాంగ్రెస్ నాయకులు రంగస్థల కళాకారులు ఏజన్సీ ప్రాంత అభివృద్ధి ప్రధాత సివికే రావు ఎంతో మందికి ఆదర్శనీయులైన ఏజన్సీ ప్రాంత అభివృద్ధికి పాటుపడిన మహనీయులని ఎంఎల్ ఏ వెంకట్రావు అన్నారు.గురువారం చర్లలోని శైలజా విహార్ లో సివికే రావు తృతీయ వర్ధంతి సభ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన ప్రసంగించారు.ఆనాడు ఈ ప్రాంత విద్యా వైద్యంతోపాటు అనేక రంగాలలో అభివృద్ధి కి కృషిచేసిన మహనీయులని మంచి రాజకీయ వేత్త అని అన్నారు.ఉన్నత విద్యను అభ్యసించినా ఉద్యోగ భాద్యతలలోకి వెళ్లకుండా పుట్టిన ఊరు బాగుకోసం కృషిచేసారని అదే విధంగా కళారంగంలో అశేషంగా రాణించారని కళాకారునికి దర్శకుడిగా నిర్మాతగా ఎన్నో నాటకాలు రచించి ప్రదర్శిం చారని అన్నారు.కళలకు పుట్టినిళ్లు అయిన చర్లలో రాష్ట్ర స్థాయి నాటిక పోటీలు నిర్వహించిన



వ్యక్తి అని కొనియాడారు.ఆయన్ను స్పూర్తిగా తీసుకొని వారి తనయులు సివి రమణ సతీష్ కుమార్ ( హైకోర్ట్ అడ్వకేట్ ) దేవాదాయ శాఖ అడ్వైజరీ మెంబర్ లు గ్రామీన అభివృద్ధి కి విశేష కృషిచేస్తున్నారని అన్నారు.సతీష్ వృత్తిపరంగా ఎంతో బిజీగా ఉన్నా తండ్రి గారి ఆశయసాధనకు అనుగుణంగా నడుస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు.అనంతరం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు నల్లపు దుర్గా ప్రసాద్ లు మాట్లాడుతూ ఎటువంటి పదవులు ఆశించ కుండా చివర వరకు కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని పార్టీ కోసం ఎంతో కృషిచేసారని నేటి యువత ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు చింతూరి వెంకట్రావు తడికెల లాలయ్య బండారు రామకృష్ణ ఎంపిడిఓ ఈదయ్య హెచ్ డిసిఎంఎస్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్ చీమలమర్రి మురళీకృష్ణ జీవి గిరిప్రసాద్ మాతా రమణయ్య భద్రం ఎడారి గణపతి ఇందల బుచ్చిబాబు మేడిచర్ల కుమార్ లంకరాజు పొట్రు బ్రహ్మానందరెడ్డి పండు భద్రం తదితరులు పాల్గొన్నారు.



# కరుకు ప్రసాద్ ఉదారత

**-యాత్రికులు మర్చిపోయిన హ్యాండ్‌బ్యాగ్‌ను తిరిగి అందజేసిన వైనం**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::**



భద్రాచలం పట్టణంలో గోదావరి వద్ద విధులు నిర్వర్తిస్తున్న గజ ఈతగాడు కరుకు ప్రసాద్ తన ఉదారతను చాటుకున్నాడు. గురువారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఇద్దరు బంధువులు ముందుగా గోదావరి వద్దకు వచ్చి పవిత్ర స్నానమాచరించిన అనంతరం దర్శనం చేసుకునే హడావుడిలో తమ హ్యాండ్‌బ్యాగును మర్చిపోయారు. ఇది గమనించిన కరుకు ప్రసాద్ ఆ దంపతుల కోసం అన్వేషించగా సీతానిలయం వద్ద తారస పడ్డారు. దీంతో వారికి నగదు, మొబైల్ ఫోన్ కలిగిన హ్యాండ్ బ్యాగ్‌ను అందజేశారు. దీంతో సదరు దంపతులు కరుకు ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నన్నపనేని పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జడ్పీసీఈవో

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జడ్పీసీఈవో ప్రస్తుత ఎఫ్ఏసీ డీఈవో బి.నాగలక్ష్మి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ గురించి ఆరా తీశారు. భోజనం, కూరగాయలు రుచి బాగా ఉన్నాయని ప్రసంగించారు. విద్యార్థులు పాఠశాల ఆవరణ అంతా కాకుండా ఒకచోటనే కూర్చోని భోజనం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. భోజనాలు వండే ప్రదేశం శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ పాఠశాల పీఎంశ్రీలో ఉందని, కావున పెండింగ్ బిల్లులు ఏమైనా ఉంటే తనకు తెలియజేయాలని, వెంటనే తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. క్రాఫ్ట్ ల్యాబ్‌ను సందర్శించి విద్యార్థులు తయారు చేసిన వస్తువులు చూసి ప్రశంసించారు. ఆమె వెంట ఎంపీడీవో నారాయణ ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్

**బూర్గంపహాడ్ ,ఆగస్టు 22, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర ప్రాథమిక వైద్య శాల, లక్ష్మీపురంలోని సబ్ సెంటర్ ను గురువారం అసిస్టెంట్ కలెక్టర్ సౌరభ్ శర్మ సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఫ్రంట్‌లైన్ ఆరోగ్య కార్యకర్తల పని విధానాలను ఆయన నిశితంగా పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో సేవలు ఎలా అందిస్తున్నారని తెలుసుకోవడానికి స్వయంగా ఇంటింటికీ వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కార్యకర్తలు వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. వారు అనుసరించే ఆన్‌లైన్ విధానాలకు సంబంధించి అర్థం చేసుకోవడానికి ఆయన ఫ్రంట్‌లైన్ కార్మికులతో పది అంశాలు చర్చించారు. కృష్ణ సాగర్ సబ్ సెంటర్ పరిధిలోని దేవాయగుంపులోని మారుమూల గుత్తి కోయ నివాసాలను సందర్శించారు. సవాలుతో కూడిన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ విషయంలో తీసుకునే జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలని పేదల ఆరోగ్యం పట్ల ప్రతి ఆరోగ్య కార్యకర్త నుండి రైతుల వరకు మానవత్వం వ్యవహరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పిఒ డాక్టర్ స్పందన, డాక్టర్ సాహితి, డిపిఒ సలిత, పిహెచ్‌సి పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.

# బురదమయం అయిన రోడ్లపై వరినాట్లు వేస్తూ నిరసన

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం నెలలు తరబడి ఉద్యమం చేస్తున్న రోడ్ల సమస్యను పట్టించుకోని అధికారులు ఆదివాసి గ్రామాల రోడ్ల సమస్యను పట్టించుకోరా అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ ఆధ్వర్యంలో బురదమయం అయిన రోడ్డుపై ఎర్రజెండాలు, వరి నాటు వేస్తూ గురువారం నిరసన తెలిపారు. ఆ పార్టీ దుమ్ముగూడెం మండల కార్యదర్శి దాసరి సాయన్న మాట్లాడుతూ... ఒకపక్క ఇసుక లారీలు రోడ్లు చెడగొడుతుంటే ఇంకోపక్క పాడైపోయిన రోడ్లను అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వెంటనే పాడైపోయిన రోడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ రోడ్డుపై ఆధారపడే గ్రామాలు దెబ్బ నూతల, కొత్తూరు, కొత్త కమలాపురం, పాత కమలాపురం, పెద్దార్లగూడెం, అడవి రామవరం, రేగుంట, కల్లూరు గుంపు, కోడి వారి గుంపు గ్రామాల ప్రజలు, సింగవరం బీట్‌లో ఉన్న పోడు భూమిలో సాగు చేస్తున్న ప్రజలు రైతులు ఎక్కువమంది ఉన్నారని, రైతులు మండుకాట్లో తీసుకెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారని, రైతులు బాధలు అర్థం చేసుకొని చిన్నార్లుల గూడెం బైపాస్ రోడ్డు నుండి షార్ట్ కట్ నడికుడి వరకు జాతీయ రోడ్డుకి కలుస్తుందని, వెంటనే ఆ రోడ్డును నిర్మించి రైతులకు ప్రజలకు న్యాయం చేయాలని సాయన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొరసా రాంశెట్టి, రమేష్ ,సీతారాములు, రాజేష్, నాగ తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లోనే పలకరింపు ..వరదలు తగ్గితే ముఖం చాటేస్తారు

**-సీపీయం పార్టీ విమర్శ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



వర్షాలు, గోదావరి వరదలు వచ్చిన సమయంలో పలకరింపు కోసం ప్రజలను పలకరిస్తారని, వరదలు తగ్గితే వారి ముఖాన్ని కూడా చూడరంటూ సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ విమర్శించారు. గోదావరి పరివాహక ప్రాంతం ముంపు గ్రామం అయిన సున్నంబట్టి గ్రామాన్ని సీపీయం పార్టీ బృందం గురువారం సందర్శించింది. సున్నంబట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... మండలంలోని గోదావరి ముంపు గ్రామాల ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు అనేక హామీలు ఇచ్చారని, ముంపు కష్టాల నుంచి ప్రజలను ఆదుకుంటామని వరదలు సమయంలో హామీలు ఇవ్వడమే తప్ప వరదలు తగ్గిన తరువాత వారి సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయ్యారని ఆయన దుయ్యబట్టారు. బైరాగులపాడు, సున్నంబట్టి గ్రామాల మధ్య గోదావరి వరదలకు క్రీడా ప్రాంగణం పూర్తిగా మునిగిపోతుందని, గతంలో సీపీయం పార్టీ హెచ్చరించినా అక్కడే నిర్మాణాలు చేపట్టారని, చిన్ననల్లబెల్లి నుంచి కాశీనగరం, సున్నంబట్టి, బైరాగులపాడు వరకు రింగ్‌రోడ్డు నిర్మాణాన్ని చేపడతామని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చినా ఇంత వరకు దానికి అతీగతీ లేదని, సీతమ్మ ప్రాజెక్టు వల్ల వరద ముంపు మరింత పెరిగే అవకాశం ఉందని, సీతమ్మప్రాజెక్టు నిర్వాసితులకు సురక్షిత ప్రాంతంలో ఇండ్లు కట్టిస్తామని, గత ప్రభుత్వం హామీ ఇచ్చినా ఇంత వరకు అడుగులు పడడం లేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ యానబోయిన వెంకటనర్సయ్య, నల్లగొర్ల ప్రభాకర్, కుంచెం వెంకటనర్సయ్య, సంతోష్, దుర్గయ్య, బంటు శ్రీను, కొండ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చేతన మీసేవ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యంతో బాధపడుతున్న భద్రాచలం పట్టణానికి చెందిన హిందీ పండిట్ ఏ.వి. రావుకు చేతన మీసేవ నిర్వాహకుడు భూక్యా రంజిత్ నాయక్ బియ్యాన్ని అందజేసి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు.పండిట్ ఏ.వి. రావు ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న రంజిత్ నాయక్, అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్, కాంగ్రెస్ నాయకుడు బొల్లినేని ధర్మారావుల చేతుల మీదుగా 25 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా క్లాసిక్ షరీఫ్, ధర్మారావు మాట్లాడుతూ.. హిందీ పండిట్ ఏ.వి. రావు గతంలో పట్టణంలో ఉచితంగా హిందీ, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించారని గుర్తు చేశారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, సిబ్బంది విజయ్, ప్రేమ్ పాల్గొన్నారు.

# మారుమూలగ్రామమైన కిష్టారంపాడులో వైద్య శిబిరం

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న మారుమూల గ్రామమైన కిష్టారంపాడు గ్రామంలో డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇద్దరికి మాత్రమే జ్వరం ఉన్నట్లు గుర్తించి వారికి ఆర్టీటీ,మలేరియా పరీక్షలు చేశారు. మలేరియా లేదని, మాములు జ్వరం అని నిర్ధారించి మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా సాధారణ వ్యాధులకు మందులు అందజేశారు. జ్వరాలు వస్తే అశ్రద్ధ చెయ్యకుండా పీహెచ్‌సికు రావాలని సూచించారు. పీహెచ్‌సిలో అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సురక్షితమైన సుఖప్రసవం కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తప్పకుండా రావాలని, చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాలు అందరికి తప్పకుండా వేయించాలని,వర్షాకాలం కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీళ్లు నిల్వలేకుండా చూసుకోవాలని, దోమ తెరలను వినియోగించుకోవాలని, ఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నగేష్, హెచ్ ఈ ఓ బాబురావు, హెల్త్ అసిస్టెంట్‌లు సుబ్బారావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం సీఐగా వెంకటప్పయ్య నియామకం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం సీఐగా తళ్ళూరి వెంకటప్పయ్యను పోలీసు ఉన్నతాధికారులు నియమించారు. దుమ్ముగూడెంలో సీఐగా పనిచేసిన బొడ్డు అశోక్‌కు డీఎస్పీగా పదోన్నతి రావడంతో ఆయన స్థానంలో వెంకటప్పయ్యను సీఐగా అధికారులు నియమించారు. నూతనంగా సీఐగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టనున్న వెంకటప్పయ్య గతంలో దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పనిచేశారు. ఆయనకు సీఐగా పదోన్నతి కల్పించి సీఐడీ విభాగంలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వర్తిస్తుండగా తాజాగా దుమ్ముగూడెం సీఐగా పోలీసు ఉన్నతాధికారులు ఆయనను బదిలీ చేశారు. ఈ మేరకు పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులను జారీ చేశారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

## - మణుగూరులో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ప్రదర్శన




మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 21 :

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను నిరశిస్తూ పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా మణుగూరు పట్టణంలో గురువారం అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీప్రదర్శన నిర్వహించారు. అనంతరం అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. తక్షణమే పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, ప్రపంచశాంతిని కాపాడాలని డిమాండ్ చేశారు. తొలుత మణుగూరు తహశీల్దార్ కార్యాలయం నుంచి పూలమార్కెట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ముద్దా భిక్షం, ఆర్.మధుసూదన్‌రెడ్డి, మల్లెల రామయ్య, వట్టం నారాయణదొర, పూర్ణచందర్‌రావు, వాసిరెడ్డి చలపతిరావు, చంద్రం, నాగేశ్వరరావు, నాసర్‌పాషా, నెల్లూరు నాగేశ్వరరావు, సత్రపల్లి సాంబశివరావు, నైనారపు నాగేశ్వరరావు, జీవీ, రాయల భిక్షం, సీతారాములు, కూచిపూడి బాబు, గడ్డం వెంకటేశ్వర్లు, రహీంపాషా, యూసఫ్, జావిద్, హబీబ్, ఇస్మాయిల్, సిరాజ్‌పాషా, ముస్తఫా, సోమేశ్వరగౌడ్, సాంబశివరావు, రమాదేవి, కొమ్ము హుస్సేన్, కొండయ్య, కళ్యాణ్‌బాబు, వేర్పుల నరేష్, బోస్, బాబా, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 21 :



అశ్వాపురం మండలంలో రామచంద్రాపురం స్టేజి వద్ద గోదావరి వరద ఉధృతిని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రజలెవ్వరూ వరదలను దాటే సాహసం చేయొద్దని.క్రమంగా వరద తగ్గే అవకాశం ఉందని,రెవిన్యూ అధికారులు,పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు వరద ఉధృతిని అంచనా వేస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారని,ప్రజలెవ్వరూ అధైర్య పడవద్దని,భయ భ్రాంతులకు గురికావద్దని,ఏదైనా ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర నెంబర్ లకు ఫోన్ చేసి సేవలను పొందాలని తెలిపారు.,ఈ కార్యక్రమాల్లో నాయకులు బూరెడ్డి వెంకటరెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,సామా కృష్ణారెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

## - ఎస్సై పొదిలి వెంకన్న



బోనకల్, ప్రభాతవార్త :

బాలల హక్కుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బా ధ్యత అని బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై పొదిలి వెంకన్న మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరు కీలకపాత్ర పోషించాలని, ఇతర హోదాలతో సంబంధం లేకుండా పిల్లల అభివృద్ధి, రక్షణ, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విద్య, ఆరోగ్యం, రక్షణ వారి అభిప్రాయాలను వక్రీకరించి హక్కులు ఉన్నాయని తెలియజేశారు. పిల్లలు సమాజానికి భవిష్యత్తు కాబట్టి వారి హక్కులను కాపాడడం మనందరి బాధ్యత అని అన్నారు. విద్య ఆరోగ్యం ఇతర సేవలలో అవకాశం కల్పించాలన్నారు. పిల్లల అభిప్రాయాలను గౌరవించడం బాధ్యతగా తీసుకోవాలి అన్నారు. ఆరోగ్యంగా, సురక్షితంగా జీవించే హక్కు పిల్లలకు కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, హెల్త్ సూపర్వైజర్ మంద దానయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద క్రీడాకారునికి ఆర్థిక సహాయం

## - క్రీడాలతో రాష్ట్రానికి పేరు తేవాలన్న సూర్య భాయ్



పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 21:

పేదరికంలో ఉన్నప్పటికీ క్రీడల్లో రాణిస్తూ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మండల కేంద్రానికి చెందిన ఆదివాసీ యువకుడు దబ్బగట్ల లోకేష్‌కు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్యరామ్ అండగా నిలిచారు. పాండిచ్చేరిలో జరగనున్న జాతీయస్థాయి వాలీ బల్ పోటీలకు హాజరు కావడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లోకేష్ కి సూర్యరామ్ 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించినారు. కిన్నెరసాని స్పోర్ట్స్ పాఠశాలలో అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్న లోకేష్ అండర్14 విభాగంలో తన సత్తాను చాటాడు. హనుమకొండ, జార్ఖండ్‌లలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచాడు. అద్భుతమైన క్రీడా ప్రదర్శనతో జాతీయస్థాయి పోటీలకు లోకేష్ ఎంపికయ్యాడు. పేదరికం కారణంగా జాతీయస్థాయిలో తెలంగాణాకు పేరు తీసుకురావాలన్న తన కల ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశాడు.విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మంత్రి సీతక్క తనయుడు కుంజ సూర్యరామ్ వెంటనే స్పందించి లోకేష్‌కి ఆర్థిక సహాయాన్ని అందించారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడంలో తమ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని సూర్యరామ్ పేర్కొన్నారు. లోకేష్‌ను ఇతర క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలని, జాతీయ స్థాయిలో విజయం సాధించి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని అయన ఆకాంక్షించారు. లోకేష్ కు సహాయం అందించిన సూర్యరామ్‌కు లోకేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం,సూర్యన్న టీం సభ్యులు సతీష్,భాను, పానుగోటి చంద్రరావు,అచ్చా నవీన్,జరుపుల రాము నాయక్, కోడిరెక్కల సాయి, కుమార్,కల్తీ ప్రభాకర్,అత్తె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ పురుగుపై రైతులకు అవగాహన

చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 21:







పత్తి రైతులకు గులాబీ రంగు పురుగుపై అవగాహన సదస్సు గురువారం ఎల్‌డీసీ, కేవైఆర్‌డీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర లిడిడి ప్రతినిధి మధుసూదన్ రావు,కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ టీ. పావని మాట్లాడుతూ ఎల్ డి సి కేవైఆర్డి సంయుక్త ఆధ్వర్యంలో ఈ విధమైన కార్యక్రమం ఏర్పాటు చేయటం మంచి పరిణామం అని వారన్నారు పత్తిలో ఏ విధమైన యాజమాన్యం పద్ధతులు అవలంబించాలనే దానిపై గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉందని రైతుల విత్తిన 45 రోజులు నుండి గులాబీ రంగు పురుగు ఉనికిని గమనించాలన్నారు అనంతరం లింగాకర్షణ బుట్టలు అమర్చి వరుసగా మూడు రోజులు బుట్టలతో ఎనిమిది తల్లి రెక్క పురుగులు పడటం గమనించిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని , గడ్డి పూలు ఎప్పటికప్పుడు ఏరి నాశనం చేయాలన్నారు మందులు ఉదయం పూట పదిగంటలలోపు ఏడు గంటల లోపు పిచికారి చేయాలని వారు చెప్పినారు అదేవిధంగా ఎల్ డి సి కంపెనీ ప్రతినిధి మధుసూదన్ రావు మాట్లాడుతూ పత్తి నాణ్యతను పెంచుకోవడానికి గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు పంపిణీ చేస్తున్నామని వారు చెప్పారు అనంతరం ఈ కార్యక్రమంలో కేవికే ఇంచార్జి కోఆర్డినేటర్ టీ. పావని మాట్లాడుతూ ప్రతి పంట జనవరి తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ చేనులో ఉంచకూడదు అని పంటకు నీరు ఎరువులు పెట్టి పంట కాలాన్ని పొడిగించకూడదని పత్తిలో నాణ్యతను పెంచుకోవడానికి ఈ లింగాకర్షణ బుట్టలు విరివిగా రైతులు వాడాలని వారు పేర్కొన్నారు అనంతరం కారుణ్య సంస్థ ప్రతినిధి మధుసూదన్ రావు మాట్లాడుతూ మరిన్ని కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి సోములపల్లి మానస, వ్యవసాయ విస్తరణ అధికారులు తేజ, అయేషా, తహియ, రాము, కల్యాణి,కార్తీక్ పాల్గొన్నారు.

# సిపిఎస్ ను రద్దు చేయాలని పోస్టర్ ఆవిష్కరణ..

ఇల్లందు, ఆగస్టు 21, ప్రభాతవార్త:



సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి,1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం (టిజీసిపిఎస్ఈయు) ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడారు. సెప్టెంబర్ 1న, హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సిపిఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభకు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టిజీసిపిఎస్ఈయు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా 33 జిల్లాల్లో సిపిఎస్ ఉద్యోగులతో ముఖాముఖి నిర్వహిస్తున్నామన్నారు. భద్రాద్రి, ఖమ్మం జిల్లాల నుండి ఆత్మగౌరవ సభకు అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిజీటిఏ జిల్లా అధ్యక్షుడు, ఇల్లందు తహసీల్దార్ కోట రవికుమార్, టిజీటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, టిజీటిఏ రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ తూమాటి శ్రీనివాస్, టిజీటిఏ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గన్య నాయక్, టిజీటిఏ జిల్లా మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి, టిజీటిఏ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజారావ్, టిజీటిఏ జిల్లా నాయకులు పి.కృష్ణ, గంటా ప్రతాప్, టిజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు బద్రు నాయక్, టిజీఆర్ఎస్ఏ జిల్లా జనరల్ సెక్రటరీ రాజులు, ఇల్లందు యంపిడిఓ ధన్ సింగ్, ఇల్లందు మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దర్శన్ గౌడ్, సీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్, నాయబ్ తహసీల్దార్, టిజీఆర్ఎస్ఏ జిల్లా నాయకులు రాజేశ్వర్, మోహనరావు, లక్ష్మణ్, కాక శ్రీను, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ముంపు ప్రాంతాలలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి

**-సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సభ్యులు సాధన పల్లి సతీష్.**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : గత కొద్ది రోజులుగా ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా తీవ్రస్థాయిలో గోదావరి వరదలు పెరుగుతున్నందున గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాలలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు సాధన పల్లి సతీష్ గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నదిలోకి వరద తీవ్రత పెరిగిందని, మూడవ ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉన్నందున గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి ఫోర్ కాస్ట్‌ను ప్రజలకు తెలియజేస్తూ, హెచ్చరికలు జారీ చేయాలని అన్నారు. అధికారులందరూ ముంపు ప్రాంతాలలోనే ప్రజలకు అందుబాటులో



ఉండాలని, పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని, గోదావరి కరకట్ట స్లూ ఈజ్ లు వద్ద ఇరిగేషన్ అధికారులు కేంద్రీకరించి పనిచేయాలని అన్నారు. గోదావరి వరద పెరిగే కొద్దీ రహదారులు మూతపడి రాకపోకలు బంద్ అయ్యే అవకాశం ఉన్నందున నిత్యవసర వస్తువులన్నీ అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

# వినాయకుని విగ్రహ విక్రయదారులు విద్యుత్ భద్రత ప్రమాణాలు పాటించాలి



**-డీఈ జీవన్‌కుమార్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : వినాయకుని విగ్రహ విక్రయదారుల ప్రదేశాలలో విద్యుత్ లైన్లు ఏమైనా ఉంటే భద్రత ప్రమాణాలు పాటించాలని, సంబంధిత సిబ్బందితో అందుబాటులో ఉండి జాగ్రత్తలు పాటించాలని, ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుని భద్రాచలం డివిజనల్ ఇంజనీర్ జీవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వాడకం లేని కేబుల్ తీగలను తొలగించాలని, కేబుల్ టీవీ ఆపరేటర్లకు ముందుగానే సూచనలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. వదులుగా వేలాడుతున్న కేబుల్ వైర్లను తప్పనిసరిగా 3 అడుగుల దూరం విద్యుత్ లైన్ల కింద బంచ్ చేసి కట్టాలని, ఈ పనులు సంబంధిత విద్యుత్ సిబ్బంది పర్యవేక్షణలో జరగాలని, గణేష్ నిమజ్జనం మార్గంలో మరియు నిమజ్జన ప్రదేశాలలో వదులుగా ఉన్న లైన్లు లేకుండా చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు విద్యుత్ సిబ్బందితో సంప్రదింపులో ఉండాలని, రాష్ట్రంలో గణేష్ విగ్రహాలను తీసుకెళ్లే సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్న తరుణంలో ప్రభుత్వం ప్రత్యేకంగా సూచనలు ఇచ్చినందున భద్రాచలం, బూర్గంపాడు, దమ్ముగూడెం, చర్ల, అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం మండలాలలో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకూడదని తప్పనిసరిగా పాటించాలని కోరారు.

# ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని శిల్పినగర్‌లో ఒక యువకుడు ఉరి వేసు కుని ఆత్మహత్య కు పాల్పడిన ఘటన గురువారం రాత్రి వెలుగు చూసింది. వివరాలలోకి వెళితే ... యేసు కిరణ్ అనే యువకుడు తన ప్రేమ వ్యవహారం కారణంగా మనస్థాపం చెంది ఉరి వేసుకుని మృతిచెందినట్లు సమాచారం. విషయం తెలుసుకుని పట్టణ పోలీసులు యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ విషయంపై కుటుంబసభ్యుల ఫిర్యాదు ఆధారంగా పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నారు.





# ఈ నెల 25న ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలంపాట

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ భద్రాచలం కార్యాలయం పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను ఈ నెల 25న సోమవారం వేలంపాట నిర్వహించనున్నట్లు సీఐ రహీమున్నీసాబేగం గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఆసక్తి గల పాటదారులు ఉదయం 10.30 గంటలకు కార్యాలయంకు రావాలని వెల్లడించారు.

# రామయ్య సేవలో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని గురువారం తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణంకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



# నేడు కనకదుర్గమ్మ వారి దేవాలయంలో చీరల వేలం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం ఆర్టీసీ ఇన్‌గేట్ వద్ద వెంచేసి ఉన్న శ్రీకనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి సమకూరిన చీరలను శుక్రవారం ఉదయం 9 గంటలకు బహిరంగ వేలం వేయుబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కావున ఆసక్తి గల భక్తులు దేవస్థానం వద్దకు వచ్చి వేలంపాటలో పాల్గొని అమ్మవారి సిల్క్ చీరలు పాడుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.